# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 26, మే 2026 | 16 పేజీలు






## భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే 25

భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి. చంద్రశేఖర్

2లో...





# మహిళలే ఆర్థికాభివృద్ధికి.. మూల స్తంభాలు

**మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దుతాం**

**సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి**

**మహిళా సంఘ భవనాల శంకుస్థాపన, ఇందిరమ్మ చీరల ఆవిష్కరణ**

**కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూల స్తంభాలని, మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడంతో పాటు మహిళల కోసం రూపొందించిన నూతన డిజైన్ ఇందిరమ్మ చీరలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో పాటు అదనపు కలెక్టర్ బి హరి సింగ్, జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులు సూర్యాపేట కలెక్టరేట్ నుండి వర్చువల్ గా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు నిర్వహించే వ్యాపారాలు సొంత భవనాల నుంచి సాగేందుకు ప్రభుత్వం అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర

2లో..



# 19ఏళ్ల పగే.. మధు హత్యకు కారణం

2వ పేజీలో..

**24 గంటల్లోనే బిఆర్ఎస్ నాయకుడి హత్య కేసు ఛేదన...**

**పాత కక్షలతో చింతల పాటి మధు దారుణ హత్య...**

**ఐదుగురు నిందితుల అరెస్ట్..**

**మహిళా నిందితురాలు పరారీ...**

**దావత్ పేరుతో నమ్మించి కత్తులతో దాడి...**

**కారు, బైకు, కత్తి, సెల్‌ఫోన్లు స్వాధీనం...**

**ఐదు ఏళ్లుగా పలు మార్లు హత్యాయత్నాలు...**

**మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా**



సూర్యాపేట రూరల్, మే 25 (ప్రభాతవార్త) :

సూర్యాపేట రూరల్ మండలం యర్కారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ భర్త చింతలపాటి మధు హత్య జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. పాత కక్షల నేపథ్యంలో జరిగిన ఈ హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో మహిళా నిందితురాలు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ నరసింహ సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం ఉదయం సూర్యాపేట పట్టణంలోని అద్దె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో ఆయన భార్య



2వ పేజీలో..

# ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే

**ఆరుగాలం శ్రమించి అమ్మకానికి నిరీక్షించి !**

**వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్న రైతన్నలు**

**రైతులను పట్టించుకునే వారేరి**

బీబీనగర్ మే 25 ప్రభాతవార్త:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న వారు లేరని వాపోతున్నారు. మండల వ్యాప్తంగా యాసంగి సీజన్ లో ధాన్యం సేకరణ నత్త నడకన కొనసాగుతున్నది. రైతన్నలు పంటను అమ్ముకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే అక్కడి అధికారులు కాంట్రాక్ట్ చేయకపోవడంతో కుప్పల వద్దే రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నది. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించేందుకు అన్నదాతలు

# రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం

మునగాల ,మే 25, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరం పాలైన సంఘటన మండల పరిధిలోని మొద్దులచెరువు స్టేజి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వెంకట్రాం పురం గ్రామానికి చెందిన కీత రాజయ్య (57) కూతురు గీత సునీత(40)లు బ్యాంకు పనిపై మునగాల వచ్చి తిరిగి ఎక్సెల్

2లో..

## మహిళలే ఆర్థికాభివృద్ధికి మూల స్తంభాలు

మొదటి పేజీ తరువాయి..

కీలకమని భావించిన ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు. మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా మహిళా సంఘాల ద్వారా వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి నడుపుతు న్నామని తెలిపారు. తొలి విడతగా 500కు పైగా బస్సులను పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభిం చనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కార్యక్రమం చేపడుతున్నామని తెలి పారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, రిలయన్స్ వంటి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలే కాకుండా వ్యాపార నైపుణ్యాలు అందించేందుకు వీహబ్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించి రైస్ మిల్లులు, పెద్ద గోదాములు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మహిళా సంఘాలు సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహంలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. మహిళలు పంట మార్పిడి విధానంపై కూడా విస్తృత అవగాహన కల్పించాలని సీఎం మహిళలకు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఆదరిస్తుండడం సంతోషకరమని, వచ్చే ఏడాది మహిళలకు నూతన డిజైన్ చీరలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, మైక్రో క్రెడిట్ ప్లాన్, గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్ లు, గోదాముల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లు ఈ సందర్భంగా వివరించారు. ప్రతి నియోజక వర్గానికి ఒక పెట్రోల్ బంక్, చీరల పంపిణీ తదితర విషయాలను తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణము, వివో సంఘాలు విజయ వంతంగా పూర్తి చేసిన తరహాలోనే ఈ భవ నాలను కూడా నాణ్యతతో వేగంగా పూర్తి చేయా లని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహి ళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్య మని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొ న్నా రు. మహిళా సంఘాల భవనాలకు ప్రతి పాద నలు ఇచ్చిన వెంటనే మంజూరు చేసేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## 19 ఏళ్ల పగే మధు హత్యకు కారణం..

మొదటి పేజీ తరువాయి..

మోనిక అనుమానంతో శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం కేసును హత్యగా నమోదు చేసి ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు.

**పాత హత్య కేసుకు ప్రతీకారం :**

2007లో యర్కారం గ్రామ మాజీ సర్పంచ్ మిద్దె రవీందర్ హత్య కేసులో చింతలపాటి మధు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. అప్పటి నుంచి రవీందర్ కుమారుడు మిద్దె జీవన్ మధుపై కక్ష పెంచుకుని ప్రతీకారం తీర్చుకోవా లని భావించినట్లు పోలీసులు తెలిపారు. మధు బతికి ఉంటే తనకు ప్రాణహాని తప్పదని భావించి ఎలాగైనా హత్య చేయాలని గత ఐదు ఏళ్లుగా పథకం రచిస్తూనే ఉన్నాడు. 2021లో మధు బైక్పై వెళ్తున్న సమయంలో కారుతో యాక్సిడెంట్ చేసి చంపేందుకు ప్రయత్నించగా అది విఫలమైందన్నారు. అనంతరం నిమ్మికల్ ఫంక్షన్ హాల్ వద్ద కూడా హత్యాయత్నం చేసేందుకు ప్లాన్ చేయగా సఫలం కాలేదని పోలీసులు వెల్లడించారు. స్నేహితుల సహాయంతో పథకం :మృతుడు మధుకు దగ్గర స్నేహితులైన చింత సైదులు, మేదరి ప్రసాద్లను ప్రధాన నిందితుడు మిద్దె జీవన్ తన వర్గంలోకి తీసుకు న్నాడు. వీరు తరచూ కలిసి మద్యం సేవిస్తూ ఉండేవారని, ఈ క్రమంలో మధును హత్య చేయడం కోసం వారి సహకారం తీసుకొని ఈ హత్య చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు ముందు సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో చింత సైదులు పేరుతో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని, ఆ ఇంటి ఖర్చులు కూడా జీవనే భరించినట్లు పోలీసులు తెలిపారు. అదే ఇంటిని హత్యకు కేంద్రంగా ఉపయోగించినట్లు వెల్లడించారు.

**దావత్ పేరుతో పిలిచి హత్య**

మే 22న నేపథ్యం, మందుతో దావత్ ఉందని చెప్పి సైదులు, ప్రసాద్లు మధును తాళ్లగడ్డలోని అద్దె ఇంటికి పిలిచారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మధు అక్కడికి చేరుకున్నాడు. ఈ విషయాన్ని సైదులు ఫోన్ ద్వారా జీవన్కు తెలియజేశాడు. అనంతరం ఏ6 నిందితుడు భరత్ ద్వారా రెండు సార్లు మద్యం పంపించారు. రాత్రి 7:30 గంటల సమయంలో మధు మద్యం మత్తులో ఉండగా జీవన్, ఆనంద్ కారులో అక్కడికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లిన తర్వాత ప్రసాద్ మధు చేతులు, కాళ్లు పట్టుకోగా, ముందుగానే సిద్ధం చేసిన మటన్ కత్తితో దావత్ కు పిలిచిన సైదులు దాడి చేశాడు. వెంటనే కత్తిని తీసుకున్న జీవన్, మధు మెడ, ముఖం, భుజాలపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

**గోనెసంచిలో మృతదేహం తరలింపు**

హత్య అనంతరం మృతదేహాన్ని గోనెసంచిలో కట్టి కారులో ఎంజీ రోడ్డు నుండి కొత్త బస్టాండు అంజనపురి కాలనీ మీదగా యర్కారం లో జీవన్ తండ్రిని హత్య చేసిన ప్రాంతంలో వేద్దామని వెళ్లగా పరిస్థితులు అనుకూలించకపోవడంతో గ్రామానికి వెళ్లే స్టేజి వద్ద సమీపంలో ఉన్న కల్వర్టు దగ్గర ఒక దేహాన్ని పడేసి వెళ్లినట్లు ఎస్పీ తెలిపారు. మధు బైక్ను మిద్దె ఆనంద్ తీసుకెళ్లి బాలెంల సమీపంలోని నయారా పెట్రోల్ బంక్ వద్ద వదిలివేశాడు. అలాగే ప్రసాద్, సైదులు బైక్పై వెళ్లి హత్యకు ఉపయోగించిన కత్తి, మధు సెల్ఫోన్ను అడివేంల శివారులోని కాల్వలో పడేసినట్లు పోలీసులు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా టేకుమట్ల గ్రామ సమీపంలోని జాతీయ రహదారి65 వద్ద పోలీసులు మిద్దె జీవన్, మిద్దె ఆనంద్లను అదుపులోకి తీసుకుని విచారిం చారు. వారి సమాచారంతో మరో ముగ్గురు నిందితులను ఈనాడు కార్యాలయం సమీపంలో అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. చింత సైదులు భార్య భవాని ఈ హత్య కుట్రకు సహకరిం చినట్లు పోలీసులు గుర్తించారు. సహకరిస్తే రూ.3 లక్షలు ఇస్తామని జీవన్ ఆమెకు హామీ ఇచ్చినట్లు విచారణలో తేలింది. ప్రస్తుతం ఆమె పరారీలో ఉండగా, గాలింపు కొనసాగుతోందన్నారు.

**నిందితుల గత నేర చరిత్ర**

మిద్దె జీవన్ పై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో నాలుగు కేసులు నమోదయ్యాయి. చింత సైదులుపై రెండు కేసులు ఉన్నాయి. మేదరి ప్రసాద్ పై ఇంట్లో అక్రమ ప్రవేశం కేసు నమోదైంది. మిద్దె ఆనంద్ పై కూడా నాలుగు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని హత్యలు, భౌతిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నరసింహ హెచ్చరించారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు వెంకటయ్య, రాజశేఖర్, శివకుమార్, రామారావు, ఎస్ఐలు ఏడుకొండలు, శివతేజ, మహేందర్నాథ్, బాలు నాయక్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, టెక్నికల్ టీంను ఎస్పీ అభినందించారు.

## ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే

మొదటి పేజీ తరువాయి..



ధాన్యాన్ని తీసుకుపోగా కొనుగోళ్లు సక్రమంగా సాగకపోవడంతో ఎక్కడ చూసినా ధాన్యం రాశుల కుప్పలే కనిపిస్తున్నాయి. రైతులు వడ్లను ఆరబెట్టి క్లీనింగ్ చేసి తూకం ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. సోమవారంతో రోహిణి కార్తె మొదలైనది. ఏ సమయంలో అకాల వర్షాలు కురుస్తాయో అన్న ఆందోళనలతో రైతులు హరిగోసపడుతున్న ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదు. నైరుతి రుతుపవనాలు రావడంతో మండలంలో కొన్ని చోట్ల వర్షాలు కురిసాయి. దీంతో అన్నదాతలు మరింత ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఇప్పటికే కొంతమంది రైతులు కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు కాయడం ఇష్టం లేక వ్యాపారులకు తక్కువ ధర వచ్చిన విక్రయించిన నష్టపోతున్నారు అధికారులు స్పందించి అధిక వర్షాలు పడక ముందే వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు దుర్మరణం

మొదటి పేజీ తరువాయి..

వాహనంపై వెంకట్రాంపురం వెళ్తున్న క్రమంలో వెనుక నుండి కారు ఢీకొట్టడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం కు సూర్యాపేట ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఏ ఎస్ ఐ రత్నం తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..



అన్నారు. సోమవారం ఉదయాదిత్య భవనంలో సబ్ రిస్ట్రార్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవో లతో భూముల మార్కెట్ విలువల పై సమీక్ష నిర్వహించారు. జీవో నెం.41 ప్రకారం భూముల మార్కెట్ విలువల (మార్కెట్ వాల్యూ) నవీకరణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అర్బన్, రూరల్ కేటగిరీలుగా విభజించి ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి 1, 2, 3, 4 ఫారమ్ల ఆధారంగా ప్రాంతాల వారీగా రహదారులు, మండల కేంద్రాలు, నియోజకవర్గ పరిధులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని భూముల విలువలను అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ విలువలను పరిశీలించి ఆర్డీవో స్థాయిలో అప్లోడ్ చేస్తున్నామని, అనంతరం మార్కెట్ విలువలను ఫైనల్ చేసి కమిటీ ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. అర్బన్ కమిటీలో అదనపు కలెక్టర్ చైర్మన్గా ఉండగా, మున్సిపల్ కమిషనర్, జెడ్పీసీఈఓ, సబ్రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారని చెప్పారు. రూరల్ కమిటీలో ఆర్డీవో చైర్మన్గా, సబ్రిజిస్ట్రార్, తహసీల్దార్, ఎంపీడీవో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు. నాన్అగ్రికల్చర్ ఫిజికల్ కమిటీలలో ఫారమ్1, 2లను, అగ్రికల్చర్ కమిటీలలో ఫారమ్3, 4లను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం అన్ని వివరాలను సరిచూసుకుని నమోదు చేయాలని సూచించారు. అగ్రికల్చర్ భూములకు కనీస మార్కెట్ విలువ రూ.2.75 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.5 లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో రూ.10 లక్షలు ఉండాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి, దేవరకొండ ఆర్డిఓ ప్రియదర్శిని, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు .

# జడ్పీ హైస్కూల్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త.





నేటి బాల్యానికి పల్లె జీవనం, అమ్మమ్మల కథలు దూరమై, అంతా సెల్‌ఫోన్‌లకే పరిమితమవ్వడం ఆందోళనకరమని మండల విద్యాధికారి అంబటి అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ అంజయ్య మాట్లాడుతూ సెలవు ల్లో పిల్లలు టీవీలు, ఫోన్లతో సమయం వృథా చేయకుండా ఈ శిబిరం ద్వారా ఎంతో ప్రయోజనం పొందారని కొనియాడారు. 15 రోజుల పాటు విద్యార్థులు క్రీడలు, కరాటే, కుట్లుఅల్లికలు, చిత్రలేఖనం, నృత్యం, మంచి దస్తూరి (హ్యాండ్‌రైటింగ్) వంటి పలు అంశాలలో నైపుణ్యాలు నేర్చుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వస్తువుల ప్రత్యేక ప్రదర్శనను ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్ ప్రారంభించి, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, ముఖ్యంగా బాలికల కరాటే విన్యాసాలు, నృత్యాలు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంక ఆంథోనీ, మహమ్మద్ అబ్దుల్ గఫూర్, డ్యాన్స్ మాస్టర్ తరుణ్, క్రాఫ్ట్ టీచర్ యాదమ్మ, సీఆర్పీ పోలగోని రవికుమార్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తుతెలియని మృత దేహం గుర్తింపు

చిట్యాల, మే 25, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారులో గుర్తు తెలియని మృతదేహం గుర్తించినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ నాగరాజు ఎస్ఐ రవికుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు పింక్ కలర్ గీతల షెడ్ బ్లూ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని, వయసు సుమారు 45 నుండి 55 ఉంటుందని, మృతదేహం బాగా ఉబ్బి కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నదని వివరాలు తెలిసినవారు స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాల్సిందిగా సూచించారు.

# వెలిమినేడు పీహెచ్‌సీలో మహిళా వారోత్సవాలు

## పోషణ, ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన



**చిట్యాల రూరల్, మే 25, ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలంలోని వెలిమినేడు పీహెచ్‌సీలో పోషణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నరసింహ సమతుల ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, ధాన్యాలు మరియు చిరుధాన్యాలు తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్, అధిక చక్కెర, ఉప్పు, నూనె మరియు అధిక ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. గర్భిణీలు మరియు బాలింతలు సరైన పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవాలని సూచించారు. అధిక బరువు మరియు ఊబకాయం నివారణకు యోగ, వ్యాయామం, నడక మరియు శారీరక శ్రమ అవసరమని వివరించారు. అలాగే మొబైల్ ఫోన్, టీవీ వినియోగాన్ని తగ్గించి రోజుకు కనీసం 78 గంటల నిద్ర అవసరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు రక్తహీనత రాకుండా పోషకాహారం తీసుకోవాలని హెచ్చరించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, పీహెచ్ఎన్ లత , హెచ్‌వీ శ్యామల, ఏఎన్ఎంలు, వెలిమినేడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి యువకుడి బలవన్మరణం

చిట్యాల రూరల్, మే 25, ప్రభాతవార్త :



గడ్డి మందు తాగి యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గాజుల రవితేజ(20) అనే యువకుడు బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాల కోసం తిరుగుతూ ఖాళీగా ఉంటున్నాడు. తండ్రి మంద లించడం, ఉద్యోగం దొరకడం లేదని మనస్తాపం చెందిన రవితేజ ఆదివారం ఉదయం వ్యవసాయ భూమి వద్ద గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందారు. మృతుడి పెదనాన్న గాజుల నర్సింహ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

## వృద్ధ మహిళ మెడలోని బంగారు పూసలతాడు అపహరణ

ఆలేరు, మే 25 ప్రభాతవార్త

ఆలేరు మండలం భైరాం నగర్ గ్రామానికి చెందిన వృద్ధ మహిళ నంద బాలమ్మ ఆదివారం రాత్రి సమయంలో ఆమె తన ఇంటి బయట మంచం పై నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ఆవరణలోకి ప్రవేశించి ఆమె మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకొని ఇంటి గోడ దూకి అక్కడనుండి పరారైనట్లు తెలిపారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## లారీ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

ఆలేరు, మే 25 ప్రభాతవార్త :



లారీ ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన ఆలేరు పట్టణ కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు మండలం మంతపురి రోడ్డులో నివాసముంటూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పని చేస్తున్న మీనా బుల్, అతని స్నేహితుడు రవి బుల్ ఆదివారం అర్ధరాత్రి ఆలేరు నుండి సోమరాజు బావి మీదుగా బైపాస్ రోడ్డుపై జనగాం వైపు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఈ క్రమంలో హైదరాబాదు నుండి వరంగల్ వెళుతున్న లారీ బైకును ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో మీనా బుల్ రవి బుల్ తీవ్ర గాయాలైన మృతి చెందారు .అతని తండ్రి ప్రేమ్ బుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వడదెబ్బకు పూల వ్యాపారి మృతి

ఆలేరు, మే 25 ప్రభాతవార్త :



ఆలేరు పట్టణంలో ఎండల తీవ్రత ఒక ప్రాణాన్ని బలితీసుకుంది. స్థానిక రైల్వే స్టేషన్‌కు ఎదురుగా పూల వ్యాపారం చేసుకునే సుంకరి భాగ్యమ్మ అనే మహిళ వడదెబ్బ కారణంగా నిన్న సాయంత్రం దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు రైల్వే స్టేషన్ ఎదురుగా పూల దుకాణం నడుపుకుంటూ భాగ్యమ్మ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఎండ తీవ్రత విపరీతంగా ఉన్న సమయంలో, ఆమె గంట ప్రాంతంలో భోజనం చేయడానికి ఇంటికి వచ్చారు. అయితే ఎండ వేడికి విపరీతమైన దాహం వేయడంతో, ఆమె అన్నం తినకుండా కేవలం నీళ్లు మాత్రమే ఎక్కువగా తాగారు. ఆ తర్వాత సాయంత్రం 5 గంటల సమయంలో భాగ్యమ్మకు ఒక్కసారిగా ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది మొదలైంది. ఎండ దెబ్బ శరీరం పూర్తిగా క్షీణించడంతో ఆమె పరిస్థితి విషమించింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే, వడదెబ్బ తీవ్రత తట్టుకోలేక సాయంత్రం ప్రాంతంలో ఆమె కన్నుమూశారు. కష్టపడి జీవించే పూల వ్యాపారి భాగ్యమ్మ హఠాన్మరణంతో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల వ్యాపారులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీతాకార్మికుడు మృతి

**సూర్యాపేట రూరల్,మే 25(ప్రభాతవార్త )** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కేటిఅ న్నారం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగింది. మృతుని బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉయ్యాల జానయ్య (38) రోజువారి విధుల్లో భాగంగా సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రెక్కాడితే, డొక్కాడని కుటుంబంలో కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. జానయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సాటి గీత కార్మికులు కోరారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

హుజూర్ నగర్ క్రైమ్, మే25, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ మండలం లో ఎండల తీవ్రత ఎక్కువై వడదెబ్బ తగిలి ఓ వ్యక్తి మృతి చెందాడు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో నివసించే నాగవెల్లి శివాజీ (31) కోదాడ లోని వీడియో ఎడిటింగ్ సెంటర్ పని చేస్తున్నాడు. ప్రతిరోజూ లాగే నే బైక్ పై కోదాడ వెళ్ళి హుజూర్ నగర్ లోని తన నివాసం కు చేరుకున్న శివాజీ కళ్ళు తిరుగుతున్నాయి అలసటగా ఉందని కుటుంబ సభ్యులకు చెప్పి పడుకున్నాడు . భార్య శృతి వారి బంధువులకు తెలియపరిచి హాస్పిటల్ తీసుకుని వెళ్లింది . అక్కడ పరిశీలించిన డాక్టర్లు అప్పటికే చనిపోయాడని చెప్పారు. భార్య నాగవెల్లి శృతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు .

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 25

మండలంలోని నార్కెట్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో,11 కేవీ, మాంద్ర ఫీడర్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్లు మరియు కరెంటు వైర్ల షిఫ్టింగ్ చేయనున్నందున మంగళవారం ఉదయం 6:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఆయా ప్రాంతాల పరిధిలో పవర్ సప్లై నిలిపివేయడం జరుగుతుంది కావున వినియోగదారులు గమనించి సహకరించాలని నార్కెట్పల్లి విద్యుత్ శాఖ ఏఈ కె చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## చిలుకూరులో డాగ్, రోలెక్స్,తనిఖీలు

**చిలుకూరు మే 25, ప్రభాతవార్త :**



డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో ఎస్ ఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు నిర్మూలన, గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో చిలుకూరులో ఉన్న దుకాణాలు, హోటల్స్, కూరగాయల దుకాణాలు, మెడికల్ షాపులలో బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించామన్నారు, గంజాయి సరఫరా చేసేవారు ఎవరైనా ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళలకు పెద్దపీట



**నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత నిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు10 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టే మహిళా సంఘాలకు సంబంధించిన వివో బిల్డింగు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళల కొరకు అనేక పథకాలు ప్రవేశపెడుతుందని మహిళా సంఘాలకు బస్సులు కేటాయించడం,పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సమావేశాల నిర్వహణ కోసం వివో బిల్డింగుల నిర్మాణాల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఆర్ ఏఇ లావణ్య, ఏపిఎం దుర్గాప్రసాద్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా మనీషా ప్రదీప్, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,గుండు మహేందర్ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, షేక్ మోలానా, శ్రీరాముల శ్రీనివాస్, సీతారామరెడ్డి,గుండు పాపయ్య,సీసీ శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, మండల సమైక్య సభ్యులు రేఖాలత,షేక్ రజియా, అకౌంటెంట్ జ్యోతి,వివోలు నోసిన లావణ్య, కన్నెబోయిన ఉమారాణి,పంచాయతీ సిబ్బంది నాగరాజు,వెంకన్న పాల్గొన్నారు.

## గణేష్ కేసులో పారదర్శక విచారణ చేపట్టాలి...



**...కోదాడ,మే 25, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన దళిత యువకుడు బల్గూరి గణేష్(24) హత్య కేసు తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నెల 15న గణేష్‌ను హత్య చేశారని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య, మృతుడి తండ్రి మైసయ్య లు మాట్లాడుతూ కేసులో నిజాలు బయటకు రాకపోతే జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు. దర్యాప్తులో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ఆధారాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.దళిత యువకుడు హత్యకు గురైనా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకపోవడంపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కేసును సిట్‌కు అప్పగించి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సకాలంలో యూనిఫామ్ అందేనా

**నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:**

వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులకు యూనిఫామ్ అందడం సందేహంగానే ఉంది. ఇంతవరకు క్లాత్ రాకపోవడంతో కుట్టడం ప్రారంభించలేదు. జూన్ 12న పాఠశాలలు పున ప్రారంభమవుతాయి. ఆరోజు విద్యార్థులందరికీ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను అందజేయాలి. పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. త్వరలో మండల కేంద్రాలకు పంపనున్నారు. అక్కడినుండి ప్రధానోపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు తీసుకెళ్తారు. యూనిఫామ్ మాత్రం పంపిణీ చేయడంలో జాప్యం జరిగే అవకాశం కనిపిస్తుంది. ఒక్కొక్క విద్యార్థికి ప్రతి సంవత్సరం రెండు జతల యూనిఫాం అందిస్తారు. జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి . వాటిల్లో చదివే విద్యార్థులందరికీ పాఠశాలలు పున ప్రారంభం రోజున ఒక జత యూనిఫామ్ ఆ తర్వాత మరో జత యూనిఫామ్ అందజేస్తారు. యూనిఫామ్ కుట్టే బాధ్యత మహిళా సమాఖ్యలకు అప్పగించారు. వారు సిద్ధంగానే ఉన్నారు. కానీ క్లాత్ రాకపోవడంతో జాప్యం జరగనుంది. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే క్లాత్ సరఫరా చేసి యుద్ధ ప్రాతిపదికపై యూనిఫామ్ గుర్తించి విద్యార్థులకు సకాలంలో అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## డ్రాయింగ్ లో రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన కృష్ణమూర్తి

**చిలుకూరు మే 25, ప్రభాతవార్త :**



డ్రాయింగ్ లో రాష్ట్ర స్థాయిలో చిలుకూరు హై స్కూల్ టీచర్ రెమిడాల కృష్ణ మూర్తి ఉత్తమ అవార్డు పొందారు, ఈ సందర్భంగా చిలుకూరు హై స్కూల్ ఆధ్వర్యంలో రెమిడాల కృష్ణమూర్తిని పాఠశాల అధ్యాపకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు, సర్పంచ్ పుల్లమ్మ నాగయ్య లు మాట్లాడుతూ డ్రాయింగ్ లో ఇంకా ఎన్నో విజయాలు కృష్ణమూర్తి సొంతం చేసుకొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు, ఆర్ట్ టీచర్ గా విజయాలు సాధించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఎస్సై హనుమాన్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి గుజ్జుల నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు రాజారాం, ఏడుకొండలు, పి ఈ టి మల్లెపువ్వు శోభన్ పాల్గొన్నారు.

## శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన

**చిలుకూరు మే 25, ప్రభాతవార్త :**

చిలుకూరు మండలంలోని జెర్రీ పోతుల గూడెం గ్రామంలో నూతనంగా



చేపట్టిన శ్రీ శక్తి భవనానికి సోమవారం సర్పంచ్ భూక్య లలిత శంకుస్థాపన చేశారు, వెర్రిపోతుల గూడెం లో ఉన్న గ్రామ కంఠం భూమిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, సర్పంచ్ భూక్య లలిత మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మహిళా సంఘాలకు శ్రీ శక్తి భవన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గ నారాయణ, పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, అఖిలపక్ష నాయకులు, పొదుపు సంఘాల లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

**కోదాడ,మే 25,ప్రభాతవార్త:**



ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, రుణాలను సద్వి నియోగం చేసుకుని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని పురపా లక సంఘం 22వ వార్డు కౌన్సిలర్ తునాం కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం శ్రీసాయినగర్‌లో ఫరీద్ నగర్ స్లమ్ సమాఖ్య సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేయనున్న ప్రణాళికను మహిళలు విజయ వంతం చేయాలన్నారు. అదేవిధంగా 22వ వార్డులో ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న అర్హులైన పేదలందరినీ గుర్తించి, వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్పి షేక్ హసీనా, మహిళా సంఘాల లీడర్లు షేక్ ఖాతిజా బి, సీతమ్మ, కవితా, శ్వేతా, నాగమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.




## భారం మోపుతున్న చమురు ధరలు

**నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:**

చమురు సంస్థలు పెంచుతూ పోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజలపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి. వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారు. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ. 115. 32, డీజిల్ ధర రూ. 103.44 కు చేరింది. కేంద్ర ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో విఫలమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత వాహనాలపై ప్రయాణాలు చేయాలంటే భారమైందని పేర్కొంటున్నారు. ఇకముందు మరింత ధరలు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొంతకాలంగా నష్టాలతో చమురు సంస్థలను నడిపామని ధరలు పెంచకపోతే మరింత నష్టాల బారిన పడతామని చమురు సంస్థల యాజమాన్యాలు అంటున్నాయి. దీంతో ధరల వడ్డన తప్పడం లేదు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న జనం పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో మరింత ఇబ్బందులు పడుతున్నారు. సొంత వాహనాల నిర్వహణ భారంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా చమురు ధరలు పెంచకుండా ప్రస్తుతము వరుసగా పెంచుతూ పోతుండడంతో ప్రజలకు పాలు పోవడం లేదు. ధరలు మరింత పై పైకి పోతాయ అని ఆందోళన చెందుతున్నారు.

## భూసారాన్ని దెబ్బ తీసుకోవద్దు

**నడిగూడెం, మే 25, ప్రభాతవార్త:**

వరి కొయ్యలకు నిప్పులు పెట్టడం అగ్ని ప్రమాదాలకు దారితీస్తుందని తద్వారా భూసారం తగ్గుతుందని నేలలోని పోషకాలు నశించి భూమి నిస్సారంగా మారుతుందని నడిగూడెం భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్ అన్నారు. రైతులకు తెలియజేస్తున్నప్పటికీ పెడచెవిన పెడుతూ వరి కొయ్యలకు నిప్పులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు మేలు చేసే పురుగులు చనిపోవడంతో తెగుళ్ల పెరుగుతాయని పేర్కొన్నారు. పొగతో గాలి కలుషితమై శ్వాస సమస్యలు ఏర్పడతాయన్నారు. వరి కొయ్యలకు నిప్పులు పెట్టే బదులు రోటవేటర్ తో భూమిలోనే దున్నించి కుళ్లిపోయేలా చేయాలని అన్నారు. దీంతో పొలానికి మంచి సేంద్రియ ఎరువు లభిస్తుందని భూసారం పెరిగి మంచి దిగుబడులు వస్తాయని అన్నారు. వరి కొయ్యలను తగలబెట్టడం మానుకోవాలన్నారు.

## బేతవోలు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం



**చిలుకూరు మే 25, ప్రభాతవార్త :**

చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి వెళ్లే రహదారిపై బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి, చిలుకూరు నుండి బేతవోలు గ్రామానికి వెళ్లే ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని తొలగించి ఈనాటి నుండో ఎదురుచూస్తున్న వాహనదారులకు నూతన వంతెన నిర్మాణ పనులకు మోక్షం లభించింది, ఈ రహదారిని రెండు వరుసల రహదారిగా మార్చారు, బ్రిడ్జి ఇరుకుగా ఉండటంతో నీటి సరఫరా శాఖ వారు నూతన వంతెన నిర్మాణానికి రూ, కోటి రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించారు, ఈ రహదారి వైపు వెళ్లే వాహనదారులు పక్కన వంతెన నిర్మించడం జరిగింది. గమనించాలని అధికారులు తెలిపారు

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**హాలియా, ప్రభాతవార్త, మే 25:**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని టిఆర్జిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలోని బస్టాండ్ ఆవరణలో సంఘం ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలైన్ గారి దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లోబల్ వార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజల అనవసర బయో వందనాలు సృష్టిస్తుందన్నారు. రూపాయి పతనం కూడా రైలుదారుల పెరుగుదల బిజెపి అసెంబ్లీ పాలనకు నిదర్శనం అన్నారు. బిజెపి పాలనలో రూపాయి విలువ 25 నుంచి 30 వరకు పతనం అయిపోయిందని ఇది దిగుమతుల ఖరీదవడానికి ధరలు పెరగడానికి ప్రధాన కారణం అని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై ఎక్స్చేంజ్ డ్యూటీ భారీగా పెంచిందని ధరలు పెరిగితే లాభం ప్రభుత్వానికి నష్టం ప్రజలు అని అన్నారు. తక్షణమే ప్రజా వ్యతిరేక విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాయక కార్యదర్శి రమావతి నరేష్ నాయక ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జటవత్ చంద్రుడు



నాయక్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దిరావత్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ జటావత్ లాలు నాయక్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలూ నాయక్, రమావత్ రమేష్ నాయక్, నియోజకవర్గ సలహాదారుడు జటావత్ రాములు నాయక్, నియోజకవర్గ కోశాధికారి ప్రదీప్ నాయక్, గిరిజన నాయకులు మాజీ ఎంపీటీసీ సపవత్ హచ్చు నాయక్, రమావత్ శంకర్ నాయక్, నిడమనూరు మండల అధ్యక్షులు సభావత్ వినోద్ నాయక్, మెగావత్ రవి నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పంట అవశేషాలను కాల్చవద్దు

**త్రిపురారం, మే 25. ప్రభాతవార్త:.**



రైతులు అనాలోచితంగా తమ పంట వేద్దాలని కాల్చి భూసారం తోపాటు పర్యావరణానికి హాని కలిగించవద్దని ఎస్ ఐ కైగూ రు నరేష్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రస్తుత ఏసంగి వ్యవసాయ పనులు ముగిసినందున చెత్త చెదారం, పంట అవశేషాలు గడ్డి కి నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు. దీనివల్ల వేసవి కాలంలో గాలి వేగంగా వీచే పరిస్థితి లున్నందున మంటలు త్వరగా వ్యాప్తి చెంది అదుపులోకి రాకపోవడంతో ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే పరిస్థితి ఉందన్నారు. మంటలు పెట్టడం వల్ల పంట అవశేషాలు కాల డం తో పాటు భూమిలో గల సహజ పోషకాలు, సేంద్రియ పదార్థాలు, పంటల కు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడేప్రమాదం ఉందన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించడం లేదా శాస్త్రీయ పద్ధతిలో తొలగించాలన్నారు. ప్రజలు,రైతులు అగ్ని ప్రమాదాల నివారణలో బాధ్యతగా వ్యవహరించి సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు. వీటిపై పోలీసు శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తుందని ప్రజలు, రైతులు అవగాహనతో కూడిన అప్రమత్తతో వ్యవహరించి పోలీసులకు సహకరించాలన్నారు

## న్యాయవాదులు కోర్టుల విధుల బహిష్కరణ

**మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త**



హైదరాబాద్ నగర ప్రముఖన్యాయవాదిఖాజా మొయిజుద్దీన్ హత్యను నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టుల విధులను పూర్తిగా బహిష్కరించారు. ఉదయం కోర్టు ప్రారంభ సమయం నుండి సాయంత్రం వరకు న్యాయవాదులెవ్వరూ అదనపు జిల్లా జడ్జి కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మొదటి రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులకు హాజరుకాకుండా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరు వెంకటేశ్వర్లు జంగిలి ఎల్లయ్యయాదవ్ లు మాట్లాడుతూ న్యాయవాది మొయిజుద్దీన్ హత్య పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. న్యాయవాదుల రక్షణకే ముప్పు వాటిల్లడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. దారుణానికి ఒడిగట్టిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు ఎండి ఇబ్రహీం, మేక కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని, ఐక్యతను చాటడానికి ప్రతి ఒక్కరూ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొయిజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని బార్ అసోసియేషన్ సభ్యులంతా ప్రార్థించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, జాయింట్ సెక్రెటరీ రాయారపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, భూక్యా రమేష్, పెండ్యాల నరసింహారావు, బొంగర్ల నాగరాజు, తడకమళ్ళ రామరంగారావు, ఎస్ఆర్కె ప్రభాకర్, చిలుకూరి శ్యామ్, కందిబండ శ్రీనివాస్, బంటు మోహన్, దొరపల్లి రాములు, బంటు వెంకటేశ్వర్లు, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, బంటు మోహన్, సిహెచ్ఇడి ప్రసద్, ఆర్.సతీష్, కార్తీక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సంఘం బలోపేతానికి చేస్తా



**యాదగిరిరాజు మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా లోని శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి భట్రాజు అన్నదాన సత్రంలో నిర్వహించిన నల్గొండ జిల్లా యువజన ఎన్నికలలో యువజన సంఘం అధ్యక్షుడిగా బిరుదరాజు యాదగిరి రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన భట్రాజు సంఘం వెల్ఫేర్ ఫెడరేషన్ చైర్మన్ చక్రహరి బాలరాజు తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర, జిల్లా పెద్దలు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హాలియా, ప్రభాతవార్త, మే 25:**



హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997 98 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ చెన్నమ్మ, ప్రభావతి, సరిత, జానకమ్మ, సునీత, గాయత్రి, అనంతం, చాపల వెంకన్న, మల్లయ్య, కృష్ణారెడ్డి, రామలింగయ్య, మల్లికార్జున్, బాలు, గంగాధర్ , భాస్కర్ కోటేష్, సత్యనారాయణ, తిరుమల, సైదులు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మహిళా సమాఖ్య భవన శంకుస్థాపన

.మహిళల సామాజిక సాధికారతకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే బీఎల్ఆర్

**మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త**



మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం చింతపల్లి,దామరచర్ల, వేములపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజాప్రభుత్వ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలనే లక్ష్యంతోనే ప్రత్యేక భవణాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. వడ్డీ లేకుండా అందిస్తూన్న రుణాలతో పాటు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ దండ ప్రభాకర్ రెడ్డి, పిఆర్ ఏ ఈ ఈ జి. వరలక్ష్మి, ఏపిఎం లు గుంటి దిలీప్ కుమార్, నిజాముద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోతు శంకర్ నాయక్,, సీసీలు దేవ్ సింగ్, రాజేష్, రాణి, సంఘ బంధం అధ్యక్షురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**రామన్నపేట, మే25 ప్రభాతవార్త**

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని రామన్నపేట ఎ.సీ.డీ.పీ.వో సమీరా సూచించారు. మండల కేంద్రంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి డి పి ఓ సమీరా గర్భిణీలు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారం పై అవగాహన కల్పించారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్య సూచనలు పాటించాలని తెలిపారు. అనంతరం తల్లులకు ఫుడ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమలత, ఏ.ఎన్.ఎంలు సాదియా, మంజుల, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు



## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, మే 25 ప్రభాతవా ర్త**



మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ లో సోమవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు తెలిపారు. రెడ్డి కాలనీ ఆర్చ్ వద్ద సుమారు 60 65 సంవత్సరాల వయసు గల వ్యక్తి చనిపోయి ఉండగా, వంటిపై బ్లూ కలర్ పాయింట్, తెల్ల షర్ట్, రెడ్ కలర్ టవల్ కలిగి ఉన్నాడు. ఎండ వేడిమి తట్టుకోలేక వడదెబ్బతో చనిపోయి ఉంటాడని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి,ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతిని ఆచూకీ తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

# పేద ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

చండూరు,మే25,ప్రభాతవార్త:

పేద ప్రజలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని మున్సిపల్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు అన్నారు.సోమవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు 3,85,500/రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథులు 13 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యంపట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక



సాయం అందిస్తోందని పేర్కొన్నారు.సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో వైద్యం,విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారాప్రయోజనం పొందుతున్నాయని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న,ఋషిపాక వాసు,కటకం రమేష్,కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్,మొగుదాల వెంకన్న,షరీఫ్,ఐతరాజు మల్లేష్,బోడ వెంకటేష్,నల్ల సత్యనారాయణ,ఇరిగి వెంకటేశం,పన్నాల లింగయ్య,వందుల సత్యం,గంట యాదయ్య, మాస కృష్ణ,జూలూరు వెంకటేశం,లతీఫ్,ఏకాలపు ఆంజనేయులు,ఇరిగి శంకర్, రావిరాల రాజు,ఋషిపాక సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి మర్రిగూడ రైతులు విలవిల...




### ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం జాప్యం

### రైతు కష్టం కన్నీటి పాలు

మర్రిగూడ,మే25,ప్రభాతవార్త:

ఆరు గాలం కష్టపడి పండించిన వరిధాన్యం రైతన్నలు అకాల వర్షానికి ఆగమాగం అయ్యారు.రెండు నెలలుగా ఐకెపి సెంటర్లలో పోసిన వరిని ఎట్టకేలకు మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ గిడ్డంగులలో దిగుమతి చేసుకునే సమయంలోనే అధికారులకు చుక్కెదురైంది.సోమవారం ఈదరగాలులు,భారీ వర్షంతో మర్రిగూడెంలో ఐకేపీ సెంటర్లలో ఉన్న ధాన్యం తడిసి ముద్దవ్వడంతో రైతులు విలవిలలాడారు.మర్రిగూడలో ఐకెపి సెంటర్‌లో ఉన్న ఇంచుమించు 130మంది రైతుల 5నుండి 6వేల క్వింటాళ్ల వరి ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.మొదటి నుంచి రైస్ మిల్లర్ల నుండి నిర్లక్ష్యం,హమాలీల కొరత,వరి ధాన్య ఎగుమతి చేయడంలో ఉన్నతాధికారుల సమన్వయ లోపం పూర్తి స్థాయిలో ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని మర్రిగూడ,యరగండ్లపల్లి, కొండూరు,కుదబక్షి పల్లి ,వట్టిపల్లి శివన్నగూడ గ్రామాలలోని రైతులు బిక్కు బిక్కు మంటూ ఎదురుచూస్తున్న సమయంలో సోమవారం కురిసిన వర్షానికి,ఈదరగాలులకు నిరాశ ఆందోళన గురయ్యారు.తక్షణం సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తమ వరి ధాన్యాన్ని తరలించి న్యాయం చేకూర్చాలంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి



మర్రిగూడ,మే25,ప్రభాతవార్త:

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ రజాక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ భారతదేశంలో గోవును కోట్లాదిమంది హిందువులు పవిత్రంగా భావిస్తారని,మత సామరస్యాన్ని కాపాడేందుకు,హిందువుల మనోభావాలను గౌరవిస్తూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను కన్నీరు కార్పనివ్వకూడదని ముస్లిం మత పెద్దలు తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని పేర్కొన్నారు.దేశంలో శాంతి,సౌభ్రాతృత్వం వెల్లివిరియాలంటే అన్ని మతాల ప్రజలు ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుకోవాలని,ఈ మేరకు ముస్లిం పెద్దలు ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయమని,వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అబ్దుల్ రజాక్ తెలిపారు.గో సంరక్షణ కేవలం ఒక మతానికి సంబంధించిన అంశం కాదని,భారతీయ సంస్కృతి, వ్యవసాయ రంగానికి గోవు వెన్నెముక అని ఆయన అభిప్రాయపడ్డారు.అందుకే గోవును జాతీయ జంతువుగా ప్రకటించి చట్టపరమైన రక్షణ కల్పించాలని కేంద్రాన్ని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



మర్రిగూడ,మే25,ప్రభాతవార్త:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 60 మంది లబ్ధిదారులకు సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.24,59,000 రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్‌రావు మండల కేంద్రంలోని కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మునుగోడు,మే25,ప్రభాతవార్త:



మునుగోడు మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.అనంతరం మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి,ప్రహరీ గోడ నిర్మించే స్థల పరిశీలనతో పాటు,కస్తూర్బా కళాశాల భవనాన్ని,పాఠశాలలో వంటగది, డైనింగ్ హాలు,తరగతి గదులు,టాయిలెట్స్‌ను పరిశీలించారు.విద్యార్థినులు ఇబ్బంది పడకుండా పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇపుడు ఉన్న టాయిలెట్స్,స్నానపు గదులతో పాటు డ్రెస్సింగ్ రూమ్స్ కూడా ఉండాలని,వంటగది పక్కనే వంట సామాను స్టోర్ చేసే గది,దాని పక్కనే డైనింగ్ హాల్ ఉండే విధంగా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు.కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి అవసరం ఉన్నదని,ప్రస్తుతం ఉన్న వాటితోపాటు చేయాల్సిన పనులకు సంబంధించిన జాబితా రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు డిఈఓ భిక్షపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,కస్తూరిబా పాఠశాల సిబ్బంది ఉన్నారు.




## సత్యనారాయణ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి,మే25,ప్రభాతవార్త:



పట్టణంలో బీసీ కాలనీకి చెందిన తోట పల్లి సత్యనా రాయణ అనారోగ్యం కారణంగా మరణించారు. సోమవారం సర్పంచ్ వసునూరి యుగేందర్‌రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని నివాళులర్పించారు.తదనంతరం అతని కుమారులు శ్రీనివాస్,శంకర్ లను పరామర్శించారు.ఈ పరామర్శించినవారిలో ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య,వార్డ్ మెంబర్,వస్కుల స్వప్న శ్రీను,వెంకటేష్,నర్సింహాచారి,రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## చలివేంద్రానికి మజ్జిగ పంపిణీ

కొండమల్లేపల్లి,మే25,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి రాంరెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు కేంచ వెంకట్ వంద కేజీల పెరుగు అందించి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కే.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు వెంకట్ ను ఘనంగా సన్మానించి,అభినందించారు.వేసవిలో పాదచారులకు మజ్జిగ అందించడం ఎంతో మంచిదని,దాహార్తిని తీర్చిన పుణ్యఫలం దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము,సంపెంగ మురళి,ఎండి లతీఫ్,బొడ్డుపల్లి మల్లికార్జున్, శ్రీశైలం,కొల్లూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్నాటి జన్మదిన వేడుకలు

మర్రిగూడ/గట్టుప్పల్,మే25,ప్రభాతవార్త:



మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశంను ఆయన నివాసం వద్ద మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి పూలబొకేలు అందజేసి,శాలువాతో సన్మానించారు. ఆయన జన్మదిన సందర్భంగా కానుకగా ఐదు సీలింగ్ ఫ్యాన్లను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ పేదలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య,వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం,చిలుకూరి ఆంజయ్య,ఆనంద్,నారని జగన్,పోరెడ్డి ముత్తారెడ్డి, తీరందాసు ఆనంద్,గంజి కృష్ణయ్య,మల్లేశం,బొల్లెపల్లి వెంకటేశం, రాంబాబు,అబ్బయ్య,పగిల్లా హనుమంత్,చేరుపల్లి నగేష్,చిలువేరు అయోధ్య,రవ్వ నవీన్,గంజి గణేష్,వినోద్, కమ్మం చంద్రయ్య,బాలకృష్ణ, సందీప్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

మునుగోడు,మే25,ప్రభాతవార్త:

మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 57 మందికి మంజూరు అయిన 57 లక్షల 6,612 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్, నల్లా కనెక్షన్ పర్మిషన్‌లపై చర్యలు కోరిన భీమ్ ఆర్మీ కలెక్టర్ కు వినతిపత్రం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 25



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఓల్డ్ ఎస్సీ కాలనీలో ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్ మరియు నల్లా కనెక్షన్ పర్మిషన్ మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా భీమ్ ఆర్మీ నాయకులు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ, ఇల్లు నిర్మించకుండా లేదా కనీసం పునాది పనులు పూర్తి చేయకుండా ఇంటి నెంబర్ మంజూరు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. మున్సిపాలిటీ మరియు గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం కనీసం ప్లింత్ లెవల్ లేదా గోడల స్థాయికి చేరిన తర్వాత మాత్రమే అధికారులు పరిశీలించి ఇంటి నెంబర్ కేటాయిస్తారని పేర్కొన్నారు. అయితే నార్కట్‌పల్లి ఓల్డ్ ఎస్సీ కాలనీలో ఎలాంటి నిర్మాణం లేకుండానే ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్‌తో పాటు నల్లా కనెక్షన్ పర్మిషన్ ఇవ్వడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు. గ్రామ పంచాయతీ నిబంధనలు పాటించకుండా అనుమతులు ఇచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు బిల్లు కలెక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, విషయాన్ని పరిశీలించాలని ఎంఆర్‌ఓకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## గ్రామాలలో యువ ఆపద మిత్ర సేవలు అందించాలి

### కాల్నెల్ లక్ష్యారెడ్డి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 25** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 31 (టి) బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో 7 రోజులపాటు నిర్వహించిన ఆపద యువ మిత్ర" ప్రత్యేక శిక్షణా శిబిరం సోమవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 300 మంది ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొని విపత్తు నిర్వహణకు సంబంధించిన సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ పొందారు. ఏడురోజుల శిక్షణా కార్యక్రమంలో వరదలు, తుఫాన్లు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు, మానవ నిర్మిత విపత్తులు వంటి పలు విపత్తుల స్వభావం, వాటి నివారణ, తగ్గింపు, సిద్ధత, స్పందన, పునఃస్థాపన మరియు పునరావాసం పై సమగ్రంగా శిక్షణ ఇవ్వబడింది. ఎన్డీఎంఏ (జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ) మార్గదర్శకాలకు అనుగుణంగా సమాజంలో విపత్తు అవగాహన పెంపు, ముందస్తు హెచ్చరికల ప్రాముఖ్యత, సమన్వయంతో కూడిన రక్షణ చర్యలు, కమ్యూనిటీ ఆధారిత విపత్తు నిర్వహణ పద్ధతులను కేడెట్లకు పరిచయం చేశారు. జీవ రక్షణ పద్ధతులలోని ప్రాథమిక చికిత్స , సిపిఆర్, గాయపడిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తాత్కాలిక ఆశ్రయాలు ఏర్పాటు చేయడం, రక్షణ సామగ్రి వినియోగం, ఫైర్ సేఫ్టీ డ్రిల్స్ వంటి అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలు, మాక్ డ్రిల్స్ నిర్వహించి కేడెట్లలో ప్రాక్టికల్ నైపుణ్యాలు పెంపొందించారు. అదే విధంగా గ్రామస్థాయిలో ప్రమాద పటాల తయారీ రిస్క్ మాపింగ్ , స్థానిక వనరుల వినియోగం, స్వచ్ఛంద సేవా దళాల సమన్వయం వంటి అంశాలను కూడా ఈ శిక్షణలో భాగం చేశారు. వాలెడిక్టరీ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా హాజరైన కల్నల్ లక్ష్యా రెడ్డి 31 (టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్, విశ్వ విద్యాలయ ఎన్‌సీసీ అధికారుల కృషిని





అభినందించారు. ఈ శిక్షణను నిశితంగా ప్రణాళికబద్ధంగా రూపొందించి విజయవంతంగా అమలు చేసినందుకు బెటాలియన్ అధికారులకు, శిక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కల్నల్ లక్ష రెడ్డి తన ప్రసంగంలో ఎన్‌సీసీ కేడెట్లు తమ తమ గ్రామాలు, పట్టణాలు, కాలనీలలో విపత్తు సంభవించిన ప్రతి సందర్భంలో ముందుంటూ స్పందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు."విపత్తు సందర్భంలో మీరే మొట్టమొదటి స్థాయి అధికారిగా పని చేయాలి; మీకు ఈ ఏడురోజుల్లో నేర్పిన జ్ఞానం, నైపుణ్యాన్ని కమ్యూనిటీకి చేరవేయాలి. సమాజం లో ప్రతి కుటుంబం, ప్రతి వీధిలో విపత్తు అవగాహన పెంచినప్పుడే ప్రాణనష్టం తగ్గించగలము" అని ఆయన పిలుపునిచ్చారు. "నేషన్ ఫస్ట్ " అనే ఎన్‌సీసీ నినాదాన్ని ఆచరణలో చూపించాలంటే విపత్తుల సమయంలో భయపడకుండా, నియమ నిబంధనలను పాటిస్తూ, సంబంధిత శాఖల (పోలీస్, ఫైర్, ఆరోగ్య, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థలు)తో సమన్వయం చేసి పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. "కేవలం విపత్తు సంభవించినపుడు మాత్రమే కాదు, ముందు జాగ్రత్త చర్యలు ద్వారా, చెట్లు నాటడం, డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచడం, గృహ నిర్మాణంలో భద్రతా ప్రమాణాలు పాటించడం వంటి చర్యల్లో కూడా ఎన్‌సీసీ కేడెట్లు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి" అని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంలో కల్నల్ లక్ష్యా రెడ్డి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ మరియు విశ్వవిద్యాలయ పరిపాలనకు 300 మంది కేడెట్లకు అద్భుతమైన వసతి, ఆహారం, శిక్షణా సౌకర్యాలు కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ మైదానాల్లో, తరగతి గదుల్లో, ప్రయోగశాలల్లో, హాస్టళ్లలో అందుబాటులో ఉంచిన సదుపాయాలు ఈ శిబిరాన్ని మరింత ఫలప్రదంగా మార్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ,"ఎన్‌సీసీ కేడెట్లు విపత్తు నిర్వహణలో శిక్షణ పొందడం దేశ భద్రతకు, సమాజ భద్రతకు అవసరమైన పెట్టుబడి (హ్యూమన్ రిసోర్స్ ఇన్వెస్ట్మెంట్ )" అని పేర్కొన్నారు. జిల్లాలో, రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా ఎక్కడైనా విపత్తు సంభవించినప్పుడు ఇలాంటి శిక్షణ పొందిన కేడెట్లు ముందంజలో ఉండాలని, శిబిరం అనంతరం కూడా వారంతా తమ గ్రామాలలో, కాలనీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డిఆర్డిఓ పీడీ శేఖర్ రెడ్డి, ఇంజరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేఖ, 31వ బెటాలియన్ అధికారులు లెఫ్టినెంట్ కల్నల్ శశిధర్ రావు, సుబేదార్ మేజర్ మాధవరావు, సుబేదార్ మల్లయ్య, ఆశిష్ కుమార్, యూసుఫుద్దీన్, డాక్టర్ జి. మచ్చేందర్, డాక్టర్ రాము, సిటిఓ నాగు నాయక్ పాల్గొన్నారు.

## గర్భవతులకు కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు

చిట్యాల, మే 25, ప్రభాతవార్త

ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఐ సి డి ఎస్ ఏ సి డి పి ఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో గర్భవతులకు కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లలు సరైన పోషకాహారం తీసుకోవాలని, ఆరోగ్యం పై ప్రత్యేక తీసుకుంటూ ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లల బరువు ఎక్కువ సరైన రీతిలో పెరగడం కోసం అంగన్వాడి కేంద్రాల వద్ద బాలామృతం అందజేసినట్లు తెలిపారు. యోగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాలు గల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ టి నర్సింగరావు, జోషి కుమార్, సుధాకర్, అంగన్వాడి సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ శోభారాణి, బుజ్జమ్మ, కృష్ణవేణి, మమత, లలిత, జ్యోతి, సునీత, సుజాత, నాగమణి తదితరులున్నారు.






## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎంపిక

చిట్యాల, మే 25, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎంపిక సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత ప్రతిపాదించగా, 9 వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేష్, 6 వార్డు కౌన్సిలర్ జేరిపోతుల సత్యనారాయణ లు బలపరిచారు. దీంతో నలుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిలో పాటి అరుణాదేవి మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, షేక్ షాహజాది ఇబ్రాహీం, సయ్యద్ ఇమ్రాన్ లు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి చైత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం

శాలిగౌరారం, ప్రభాతవార్త .మే 25,



శాలిగౌరారం మండలంలోని ఇటుకల పహాడ్ గ్రామానికి చెందిన యంగలి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఈ మేరకు ఆయన తన తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం చైత్ర ఫౌండేషన్ తరపున బాధిత కుటుంబానికి రూ.వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కాలనీవాసులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మే 25** ఇటీవలి అనారోగ్య కారణాలతో మృతి చెందిన చెరువుగట్టు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ కార్తీక్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎల్లారెడ్డిగూడెం గ్రామం మైసమ్మ



కాలనీవాసులు ఆయన కుటుంబ సభ్యులకు 9500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎటువంటి సహాయం కావాలన్నా అండగా ఉంటామని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో రేగట్టే కృష్ణారెడ్డి, గుజ్జుల పార్వతమ్మ, కల్లూరు శంకర్, చిక్కుల లింగస్వామి, వాడపల్లి శ్రీనివాస్, పోలగోని నాగరాజు, రెబ్బ శంకర్ శర్మ, ఎస్ కే సైదా, నల్ల శంకర్, ఎలిజాల శివకృష్ణ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో 937 గ్రామ సామఖ్య భవనాలకు స్థలాల సేకరణ, 48 భవనాల నిర్మాణం పూర్తి

## జిల్లా స్వయం సహాయక మహిళా సంఘాన్ని అభినందించిన సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి





**నల్గొండ టౌన్ మే 25, ప్రభాత వార్త:** నల్గొండ జిల్లాలో అత్యధికంగా 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థలాలను సేకరించి 48 భవనాల నిర్మాణం పూర్తి చేసినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా స్వయం సహాయక మహిళా సంఘాన్ని అభినందించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిర్వ హిస్తున్న మహిళ వారోత్సవాన్ని పురస్క రించుకుని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అంతేకాక మహిళలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరల నూతన డిజైన్ (చిలకపచ్చ డిజైన్) ను వర్చువల్ గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధికంగా 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థలాలను సేకరించడమే కాకుండా 48 భవనాల నిర్మాణాలు కూడా పూర్తి చేయడం పట్ల ఆయన జిల్లా మహిళా సమాఖ్యను అభినందిస్తూ అధ్యక్షురాలు మాధవితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడారు. 937 గ్రామ సమాఖ్య భవనాల స్థల సేకరణ ఎలా చేశారో వివరాలు తెలియజేస్తే ఇతర జిల్లాలలో కూడా అదేవిధంగా స్థల సేకరణ చేస్తారని కోరగా, ఇందుకు నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు మాధవి స్పందిస్తూ జిల్లాలో జిల్లా మహిళా సమాఖ్య కింద 38 మండల సమాఖ్యలు ఉన్నాయని, 1144 గ్రామ సమాఖ్యలు ఉండగా, మూడు లక్షల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి ఆదేశం ఇవ్వగా, నెల రోజుల్లో 937 గ్రామ సమాఖ్య భవనాలకు స్థల సేకరణ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాధవి తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకంపై అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరారు. ఇటీవల కొంతమంది ఉచిత బస్సు ప్రయాణాన్ని రద్దు చేయాలని కోరుతున్నారని, అందువల్ల ఈ విషయంపై స్పష్టంగా అభిప్రాయం చెప్పమని కోరగా మాధవి మాట్లాడుతూ.. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం చాలా బాగుందని, ముఖ్యంగా చిన్న చిన్న ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉపాధి చేసుకునే వారికి, విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఉచిత బస్సు వల్లనే వారు చేసుకునే ఉద్యోగంలో సగం జీతం మిగులు తుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సర్వే ప్రకారం ఉచిత బస్సు కారణంగా అమ్మాయిలు మధ్యలో బడిమానేసే వారి సంఖ్య తగ్గి పోయిందని, అలాగే తల్లితండ్రులకు ప్రయాణ భారం తగ్గిందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధి కోసం వెళ్లే మహిళకు ఒక్కొక్కరికి ప్రతి నెల 8 నుండి పదివేల వరకు మిగులుతుందని, అందువల్ల ఈ అంశంపై గ్రామ సమాఖ్య సమా వేశాలలో చర్చించా లని చెప్పారు. అంతేకాక గ్రామ సమాఖ్య సమావేశాల్లో పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని, సేంద్రియ ఎరువులు, క్యాన్సర్ వంటి వాటిపై కూడా మాట్లాడాలని సీఎం చెప్పారు. తెలంగాణలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని, మహిళలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా నిలబడుతుందని అన్నారు. మహిళలు ఆదాని, అంబానితో పోటీ పడేలా వారికి పెట్రోల్ బంకులను అప్పగించడం జరిగిందని, అలాగే మహిళలకు రుణాలు ఇవ్వడం ద్వారా ధాన్యం కొనుగోలుతో పాటు, గోదాముల నిర్మాణానికి చర్యలు తీసు కుంటున్నామని, ప్రతి మండలంలో పెద్ద గోడౌన్ కట్టించి భవిష్యత్తులో ధాన్యాన్ని భద్రపరిచి మిల్లర్లు అక్కడికె వచ్చి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకుగాను ప్రతి మండలంలో రెండు నుండి నాలుగు ఎకరాల వరకు భూసేకరణ చేయాలని, అవసరమైన లాజిస్టిక్స్ ఏర్పాటు కల్పించాలని జిల్లా కలెక్టర్లను ఆదే శించారు. అలాగే మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడమే కాకుండా, రుణం ఇస్తామని, రాష్ట్రం నలుమూలల మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత ఎదిగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా మహిళా సమాఖ్య భవనాలు మంజూరు చేయడం సంతోషమని, జిల్లాలో 937 భవనాలకు స్థల సేకరణ చేయడమే కాకుండా, 48 పూర్తి చేయడం అభినంద నీయమని అన్నారు. ఇతర భవనాలను కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీటితోపాటు ఫుడ్ ప్రాసెసింగ్, గోడౌన్ల నిర్మాణం , పాఠశాల విద్యార్థుల యూనిఫాం త్వరలోనే వస్తాయని, వాటిని కూడా అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మహిళలు ఎదిగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్బీసీలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ ద్వారా మరింత అభివృద్ధి చెందవచ్చు అని, అక్కడే సూపర్ బజార్ కూడా నిర్మాణం చేస్తున్నందున నల్గొండ మహిళా సమాఖ్యలకు ఎంతో మేలుకు కలుగుతుందని అన్నారు. అదే సమయంలో మహిళలు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని, తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించని శాతాన్ని తగ్గించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం, తదితర అంశాలపై చర్చించాలని, మహిళలు వ్యాపారవేత్తలుగా ఆలోచించాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర సీనియర్ అధికారులు మాట్లాడారు. జిల్లా నుండి డి మఆర్డిఓ శేఖర్ రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**నల్గొండ టౌన్ మే 25, ప్రభాత వార్త:** మోడీ ప్రభుత్వం పది రోజుల్లో మూడవసారి పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజల నడ్డి విరిచిందని, పెట్రోల్‌పై లీటరుకు 2.61 రూపాయలు, డీజిల్‌పై 2.71 రూపాయలు పెంచడంతో గత పది రోజుల్లో లీటర్ పెట్రోల్ రూ 7.38 పెట్రోల్, డీజిల్ రూ. 7.49 పైసలు పెంచడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఈరోజు ఉదయం పెట్రోల్ పోసుకోవడానికి వెళ్తే 117 రూపాయల 19 పైసలని బంకులో అన్నారని చెప్పారు. ఇకనుండి ప్రతిరోజు గతంలో మాదిరిగా పెట్రోల్ డీజిల్ పై ధరలు పెంచే క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఒకవైపు ప్రధానమంత్రి మోడీ మ ప్రజలకు పొదుపు చేయాలని చెప్పి ఆయన మాత్రం పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం ఏమిటని ప్రశ్నించారు. పెంచిన ధరలను ఉపసంహరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తుందని అన్నారు. చమురు సంస్థల ఒత్తిడితో పెట్రోల్, డీజిల్ ధరలను కనీసం లీటరుకు రూ.15 వరకు పెంచడానికి కేంద్రం సిద్ధమైనట్లు వస్తున్న వార్తలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. చమురు కొరత లేదని, ధరలు పెరగవని ఎన్నికల ముందు చెప్పిన కేంద్రం నేడు వరుసగా పెంచడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. ఒక్కసారిగా భారీగా పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని దశల వారిగా పెంచడం వంచించడమేనని పేర్కొన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల సరుకుల ధరలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్‌పై వేస్తున్న పన్నులను తగ్గించాలని, ఆవిధంగా ధరలను స్థిరంగా ఉంచి ప్రజల మీద పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

# కనుల పండువగా శ్రీ పట్టాభి రామయ్య మాసకళ్యాణ మహోత్సవం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 25



అనంత స్వర్గగిరి శ్రీ పట్టాభి సీతారాముల మాసకళ్యాణ మహోత్సవం సోమవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ,ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తర పల్లి మణికంఠ చార్యులు పౌరోహితులు ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తోలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం,స్వామి వారి అమ్మవారికి పంచామృత అభిషేకం, నూతన పట్టు వస్త్రాలు, స్వామి వారి పాదాలు కడగడం,మదు పర్కము, స్వామి వారి అమ్మవారికి జీలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వడి బియ్యం, తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యాట వెంకన్న రాణీ, క్రిష్ణరెడి,లింగయ్య, పద్మ,మాంద్ర, తిరుమల గిరి, కక్కిరేణి, చిన్న తమ్మల గూడెం,నెమ్మాని,జువ్విగూడెం గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్, కేసీఆర్‌లపై విమర్శలా..?

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఫైర్

**కట్టంగూర్, మే 25, ప్రభాతవార్త,** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్), పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావులపై ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న విమర్శలపై నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం కట్టంగూరు మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రాజకీయంగా భిక్ష పెట్టిన నాయకులపైనే కొందరు సంస్కార హీనంగా మాట్లాడుతు న్నారని ధ్వజమెత్తారు. నీ నేపథ్యం ఏంటో, నువ్వు ఎక్కడి నుండి వచ్చావో ఒకసారి గుర్తుచేసుకో.. ఎన్నికలకు కేవలం ఐదు నెలల ముందు పార్టీలోకి వస్తే, నమ్మి నీకు టికెట్ ఇచ్చి గెలిపించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు, ఈ ఫార్ములా రేస్, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై విచారణల పేరుతో బీఆర్ఎస్ పార్టీని భయపెట్టలేరని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి, తెలంగాణను తెచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని, పదేళ్ల కాలంలో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టారు. దొరల కుటుంబం ఎవరిదో, దోచుకునేది ఎవరో ప్రజలకు బాగా తెలుసునని చిరుమర్తి అన్నారు. దమ్ముంటే ఇప్పుడే ఎన్నికలు పెట్టండి, ప్రజలే తేలుస్తారు“ అని సవాల్ విసిరారు. తాము అధికారంలో ఉన్నప్పుడు నకిరేకల్ నియోజకవర్గం ఎంతో ప్రశాంతమైన వాతావరణం ఉండేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత పాలనలో నియోజకవర్గం అటవీ పాలనగా, రాక్షస పాలనగా మారిపోయిందని, రౌడీయిజం పెరిగిపోయిందని చిరుమర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం పదవులు, వేల కోట్ల సంపాదన కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యం గా ప్రవర్తిస్తున్నారని, ప్రజలు వీరికి త్వరలోనే బుద్ధి చెబుతారని చిరుమర్తి హెచ్చరించారు. ఈ సమావేశంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ సర్పంచులు వడ్డే సైదిరెడ్డి, దాసరి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రావిపహాడ్ గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**

మండలంలోని రావి పహాడ్ గ్రామానికి సంబంధించి ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రావి పహాడ్ తండా నుండి మగ్దుంపల్లి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని, గత 16 సంవత్సరాలుగా సరైన మన మిత్రులు లేక పూర్తిగా చెడిపోయి గ్రామానికి బస్సు రావడం లేదని తెలిపారు. గ్రామానికి అంబులెన్స్ రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో రావి పహాడ్ రావి పహాడ్ తండా ఒకే గ్రామపంచాయతీ గా ఉండేదని ప్రస్తుతం రెండు గ్రామపంచాయతీ లు వేరువేరుగా ఉన్నప్పటికీని రేషన్ షాప్ ఒకటి మాత్రం ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సుమారు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవడం జరుగుతున్నదని తెలిపారు. గ్రామ ప్రజల



సౌకర్యార్థం రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బబిత బాలరాజ్, రాసాల కమలమ్మ, మాజీ ఉప సర్పంచులు రాసాల శేఖర్, కొంతం భాస్కర్,కొసని వెంకటేష్,యంజాల బాల్ రాజ్, గజ్జి మహేష్, కొసని సాయి, ఇంద్రియాల శివాజీ, మైలారం భరత్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికై ధర్నాలో పాల్గొన్న కార్మికులు

**రామన్నపేట మే 25 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రిలోని, మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కి సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హైదరాబాదులోని డి.ఎం.ఈ కార్యాలయాన్ని ముట్టడించారు. మండల కేంద్రంలోని సంబంధిత కార్మికులు ఈ ధర్నాల్లో పాల్గొని ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బీంపాక నాగేశ్వర్, అధ్యక్షులు ఎల్లమ్మ లు మాట్లాడారు. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనంగా 26వేల రూపాయలను అందించాలని, ప్రమాద భీమా 10 లక్షల వరకు పెంచాలని, బెడ్ సైడు కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎన్. రాజు,కే



.యాదమ్మ, ప్రధాన కార్యదర్శి శేఖర్, సహాయ కార్యదర్శి లక్ష్మి, కోశాధికారి జి. యాదమ్మ, సభ్యులు రేణుక. ఉపేందర్, అండాలు, రాధ, శంకరయ్య, రాజు, మల్లేష్, గోపి, గీత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాలు అవసరం

**నిడమనూరు ప్రభాతవార్త మే 25**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం ఐ సి డి ఎస్ సిడిపిఓ విజయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులకు పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ గర్భిణీలకు రక్తపరీక్షలు చేయించడం జరుగుతుందని, రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సమతుల ఆహారం తీసుకోవాలని చిరుధాన్యాలు ఇనుము ఉన్న పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, సర్పంచ్ శేషరాజు సంధ్య, రమ్య, మేరీ సెల్లా, ఏపీఎం శ్రీనివాస్, సీసీ తంగమణి, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు సంఘ బంధం సభ్యులు కిషోర్ బాలికలు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో థ్రెడ్ పోచంపల్లి చేనేత వైభవానికి ప్రపంచ వేదిక

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను దేశ విదేశాల వినియోగదారులకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా హైదరాబాద్ హైటెక్స్ వేదికగా భారీ చేనేత ప్రదర్శన నిర్వహించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడించారు. జూన్ 5 నుంచి 7వ తేదీ వరకు థ్రెడ్ పోచంపల్లి పేరుతో ఈ ప్రత్యేక ప్రదర్శన జరగనుందని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. పోచంపల్లి పట్టు చీరలు, ఇక్కత్ డిజైన్లు విశ్వవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని, ఆ ఖ్యాతిని మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం , జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. పోచంపల్లికి ప్రత్యక్షంగా వచ్చి వస్త్రాలు కొనుగోలు చేయలేని నగర ప్రజలు, విదేశీ సందర్శకులు, వ్యాపార వర్గాలకు హైటెక్స్ వేదికగా నేరుగా అందుబాటులోకి తీసుకురావడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మధ్యవర్తులు లేకుండా వినియోగదారులకు నాణ్యమైన చేనేత ఉత్పత్తులను చౌక ధరల్లో అందించడం ద్వారా నేత కార్మికులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో 100కు పైగా చేనేత స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోచంపల్లి పట్టు చీరలు, ఇక్కత్ డ్రెస్ మెటీరియల్స్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్, హ్యాండ్‌లూమ్ హోం డెకర్ ఉత్పత్తులు, ఆధునిక ఫ్యాషన్‌కు అనుగుణంగా రూపొందించిన వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని చెప్పారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళా శక్తి సంఘాలకు ప్రత్యేక స్టాల్స్ కేటాయించి జిల్లాలో మహిళా సంఘాలు తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించనున్నట్లు



తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ వేదిక దోహదపడుతుందన్నారు. థ్రెడ్ పోచంపల్లి ప్రదర్శనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రదర్శన విజయవంతం కోసం విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని, సోషల్ మీడియా, డిజిటల్ ప్రచారం, ప్రత్యేక ఆహ్వానాలు, నగర కేంద్రాల్లో ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటకులకు విశ్రాంతి కేంద్రాలు, పార్కింగ్, మార్గదర్శక కేంద్రాలు, ఫుడ్ కోర్టులు, చేనేత ప్రత్యక్ష ప్రదర్శన కేంద్రాలు ఏర్పాటు చేసే అంశాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. వారాంతపు సెలవుల్లో నగర ప్రజలను ఆకర్షించేలా ప్రత్యేక పర్యాటక ప్యాకేజీలు రూపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పోచంపల్లిలోని వినోభా ఆశ్రమం, టెక్స్ టైల్స్ పార్క్, పచ్చదనం అభివృద్ధి, హ్యాండ్‌లూమ్ అనుభవ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యాటకులు ఎక్కువగా వస్తే చేనేత ఉత్పత్తుల విక్రయాలు కూడా గణనీయంగా పెరుగుతాయని, తద్వారా నేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**



దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా సోమవారం గ్రామంలోని దివ్యాంగులను, దివ్యాంగుల సంఘాలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డ్ సభ్యులు తోర్పునూరి రవి గౌడ్,పొట్ల మంగమ్మ, కార్యదర్శి రాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు కావటి వరమ్మ, కొమ్ము స్వప్న,వివోకే పుష్ప, సుమలత మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీరప్ప ఆలయంలో నేతల ప్రత్యేక పూజలు

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని లక్ష్మి దేవిగూడెం గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ బాను సుధాకర్, ఉపసర్పంచ్ జెల్లల మహిపాల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,రాఘవాపురం సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, కొక్కలగొండ బాలయ్య,దొడ్డ బిక్షపతి,కొక్కలగొండ యాదగిరి,సోమ ముత్యాలు, సోమ గోపాల్, సామల ప్రవీణ్ రెడ్డి, కాసుల రఘునందన్, పల్లా భాస్కర్ రెడ్డి, ఎండి మొయిన్, కాసుల అజయ్ గౌడ్, వార్డ్ సభ్యులు, కురుమ సోదరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతి

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కొమ్మిడి కోదండ రామ్ రెడ్డి కుమారుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబా ద్‌లోని మలక్ పేట్ సగృహంలో మృతి చెందారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ బాధ్యతలు నిర్వహించారు నిర్వహించారు. గ్రామంలో ప్రభాకర్ రెడ్డి కి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి, ఆయన మృతి పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభాకర్ రెడ్డి మరణం గ్రామానికి తీరని లోటని అన్నారు

# సంఘ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తాం

మిర్యాలగూడ, మే 25. ప్రభాతవార్త:.

కుమ్మరి( శాలివాహన ) సంఘ సమస్యల పరిష్కారం కొరకు అందరి సహకారంతో సంఘటితంగా కృషి చేస్తామని ఆ సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు జమ్మిశెట్టి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో జరిగిన కుమ్మరి కులస్తుల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా బీసీలలో వెనుకబడిన వర్గంగా ఉన్న తమ కుల పటిష్టత, సంక్షేమం కొరకు కృషి చేస్తానన్నారు. తమ హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమించుదామని అందులో భాగంగానే త్వరలోరెండు లక్షల కుమ్మరి కుల సభ్యులతో భారీ మహాగర్జన నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా శిరసాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కానుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా శిరశాల అంజయ్య, కోశాధికారిగా శిరిశాల



నాగయ్య లను ఎన్నుకున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సభ్యులు కామిశెట్టి శ్రీనివాస్, కుందనపల్లి బాలకృష్ణ, ధూపాటి హరికృష్ణతోపాటు నార్ల కంటే నరసింహ,నాంపల్లి సైదులు, పుల్లారావు, రామకృష్ణ తదితరులున్నారు.

# మహిళల సామాజిక ఆర్థికా భివృద్దే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బిఎల్ఆర్.

మిర్యాలగూడ, మే 25. ప్రభాతవార్త:.

సమాజంలో సగభాగమైన మహిళల సామాజిక ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ లక్ష్యయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణతో కలిసి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన మహిళా వారోత్సవాల్లో భాగంగా చీరల పంపిణీ చేపట్టడం సంతోషాన్నిచ్చిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కొరకు వారిని స్వయం ఉపాధి రంగాలలో ప్రోత్సహించేందుకు స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాన్ని అందిస్తుందన్నారు. అదే కాకుండా



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల కేటాయింపు తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆంగోతు చక్రి నాయక్, అవుట శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు నాయకులు తదితరులున్నారు

## ఉపాధి హామీకి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి

తుంగతుర్తి, మే 25 (ప్రభాత వార్త)



: జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని ఎమ్మెల్యే మందుల సామేలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్లకుండా ఉండాలంటే ఉపాధి హామీ పథకంలో పని దినాలను 150 రోజులకు పెంచాలని కోరారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పని దినాలు తగ్గించి పేదల జీవనోపాధిని దెబ్బతీస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి, తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం, ఉపాధి అవకాశాలు పెంచడం తన ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరీ, ఉప సర్పంచ్ కత్తుల నరేశ్, నాయకులు కత్తుల రమేష్, లాదినేని పూర్ణచందర్, రెడ్డిమల్ల యాదయ్య, చారి, మందుల జానీ, ఏపీవో రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## వలిగొండలో ఈదురుగాలుల బీభత్సం

భయాందోళనలో కర్షకులు, ప్రజలు

వలిగొండ మే 25 ప్రభాతవార్త :



మండలంలోని గ్రామాలలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ఈదురుగాలులు వీయడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశులపై ఉన్న పట్టాలు గాలిలో కొట్టుకపోవడంతో వాటిని సమకూర్చలేక కర్షకులు అనేక కష్టాలు పడ్డారు. గాలి వాన బీభత్సంతో విద్యుత్ స్తంభాలు, పెద్దపెద్ద వృక్షాలు విరిగి రోడ్డుపై పడడంతో కొన్నిచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆకాశంలో ఏర్పడిన ఆకస్మిక మార్పుల కారణంగా పెద్దపెద్ద ఉరుముల శబ్దాలతో మెరుపులతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు. వాయుదేవా, వరుణ దేవా కరుణించు అని రైతులు వేడుకుంటున్నారు

## బక్రీద్ పండుగ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

భువనగిరి రూరల్ మే 25 ప్రభాతవార్త



బక్రీద్ పండుగ పురస్కరించుకొని పట్టణంలో ఉన్న ఈద్గాలలో నిర్వహించిన ఏర్పాట్లను సోమవారం భువనగిరి మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బందితో మాట్లాడారు బక్రీద్ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులు స్నేహపూర్వక వాతావరణంలో పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కతీఫ్ ఫరూక్, వార్డ్ కౌన్సిలర్లు ఎండి షఫీక్ అహ్మద్,ఎండీ లాయిక్ అహ్మద్, ఎండీ బురహన్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ కౌసర్,ఎండీ షరీఫ్ ఇక్బాల్ చౌదరి, ఎండీ కాజమ్, ఎండీ నజీర్, షరీఫ్ తదితరులు పాల్గున్నారు




## ముగిసిన నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్

మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ క్లియో స్పోర్ట్స్ లో నిర్వహించిన జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీల్లో అండర్ 11 విభాగంలో బి . అన్ష శ్రీయన్, జి .విదురు కృష్ణారెడ్డి, వి.,భవ్యశ్రీ పి. ఆరాధ్య, పి .సంజన లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. అదేవిదంగా అండర్ 13 విభాగంలో జి .దీపక్ నాయుడు, డి .అద్వైత్ రెడ్డి, ఎం. కుషల్, వై. శ్రయాన్, పి. సహస్రార్షిత, బి .చైత్ర రెడ్డి, పి. లోహిత, పి .మనస్వీలు, అండర్ 15 విభాగంలో టి .అక్షిత్ రెడ్డి , జి. దీపక్ నాయుడు, ఆర్. కార్తికేయ, డి. కార్తికేయ, కే. నేవిరెడ్డి, వి. మనోజ్ఞ అండర్ 17 విభాగంలో టి. అక్షిత్ రెడ్డి, బి. అభినవ్, కే .చాణిక్య, జి .చందన, టి. లిల్లీ గ్రేస్, రిదా హాష్మి, , పి. శ్రీ చైత్ర, సిహెచ్. యశస్విని, ఎండి ,ముసాదిక్ అలీ అండర్ 19 విభాగంలో టి .అన్విత్ నిహాల్ రెడ్డి బి .అభినవ్, ఏ. రోహిత్ సాయి, పి .వంశీ, డి . తేజస్వినిలు మెన్ అండ్ ఉమెన్ విభాగంలో జె. ,ప్రణీత్, టి. అన్విత్ నిహాల్ రెడ్డి, జి .చందన, పి. పూజితలు ఎంపికైనట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. అంజయ్య, అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ టి. ప్రశాంత్, పి నవీన్ కుమార్ ల చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంషా పత్రాలు మెడల్స్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు, సికిందర్ రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ గంజి శ్రీనివాస్, ట్రెజరర్ శరన్ కుమార్, జిల్లా కోచ్ రామకృష్ణ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

అడ్డగూడూరు, మే 25 (ప్రభాత వార్త)



:ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గల ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా 10 నుంచి 15 శాతం కంటే ఎక్కువ ధాన్యం కాంటాలు నిర్వహించలేదన్నారు. రోహిణి కార్తె ప్రారంభమైన నేపథ్యంలో త్వరలో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో నేల కలల్లో ఉన్న ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వరి దిగుబడులు, ఎరువుల అవసరాలపై ముందస్తు అంచనాలు వేయడంలో విఫలమైందని, రైతుబంధు నిధులను కూడా ముందుగానే రైతుల ఖాతాల్లో జమ చేయాల్సిందని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో సాగునీరు అందించడంతో తెలంగాణ దేశంలోనే అత్యధిక వరి దిగుబడి సాధించిన రాష్ట్రంగా నిలిచిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నట్లుగా 80 శాతం కొనుగోళ్లు పూర్తికాలేదని, వాస్తవానికి 20 శాతం మాత్రమే జరిగాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు మారోజు వెంకన్న, నాయకులు నక్క అబ్బయ్యా, బండి నాగయ్యా, చిగుళ్ళ వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి





**నేరేడుచర్ల మే 25 ప్రభాతవార్త** మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన సోమవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక - ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో నిర్వహించిన స్లమ్ స్థాయి సమాఖ్యలు, పట్టణ సమాఖ్యల సర్వసభ సమావేశాల లో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత ఆర్థిక భద్రత లక్ష్యంగా"ఇందిరా మహిళా శక్తి" పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.మహిళా సంఘాలలో లేని పేద , నిరుపేద మహిళలను గుర్తించి కొత్తగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి, వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. స్లమ్ స్థాయి సమాఖ్యలు, పట్టణ సమాఖ్యలు, స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలు ఇతర ఆర్థిక సహాయ పథకాల ద్వారా మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళలు చిన్న స్థాయి పరిశ్రమలు, ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లు, ఉపాధి ఆధారిత కార్యకలాపాలు చేపట్టి ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, సబ్సిడీ గ్యాస్ మంజూరు, ఇందిరమ్మ గృహాల మంజూరు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన మహిళకు చేరవేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. మహిళా సంఘాలు ఐక్యంగా పనిచేసి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఆయా సమావేశాలలో కౌన్సిలర్లు బొలిశెట్టి లక్ష్మయ్య, ఎండి అబ్దుల్ కలీం, యారవ లక్ష్మి, అరురి విజయలక్ష్మి ఆర్ పి లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యతో పాటు క్రీడలు కళలో రాణించాలి

**నేరేడుచర్ల మే 25 ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యత్ తో పాటు క్రీడలు కళ లో రాణించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, సోమవారం నేరేడుచర్ల లోనిపిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలలో పాల్గొని మాట్లాడుతూ వేసవి శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సాధన చేస్తూ చదువులతోపాటు క్రీడలు యోగ సంగీతం చిత్రలేఖనం నృత్యాలు తదితరాంశాల్లో రాణించాలని తద్వారా ఉన్నత శిఖరాలధిరోహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సహ పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తూ బోధిస్తారని విద్యార్థులు కళల్లో అభిరుచి కలిగి రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు విద్యార్థుల ఆసక్తుల మేరకు ప్రోత్సహించాలని కోరారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బోధన అన్ని వసతులు సదుపాయాలుగల ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి సద్వినియోగపర్చుకోవాలన్నారు వేసవి శిబిరంలోశిక్షణ ఇచ్చిన శిక్షకులు రాజు సుచిర్ నగేష్ వినోద్ లనుచక్కని ప్రదర్శనలిచ్చిన



విద్యార్థిని విద్యార్థులను ఎంఈఓ ఎం బాలు,హెచ్ఎం బట్టు మధు కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్ యారవ లక్ష్మి ,ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రెనర్ వీరవల్లి శ్రీలత స్థానికులు రాపోలు నవీన్ లతో కలిసి మొమెంటో,శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు,ఎం జానకి రాములు కొనతం వెంకటరెడ్డి వై జానయ్య బి బిక్షో టి రామ్మూర్తి ఎం యాదగిరి లాల్ సాహెబ్ వెంకటేశ్వర్లు సరిత తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు

## న్యాయవాది హత్యను నిరసిస్తూ లాయర్ల విధుల బహిష్కరణ

**హుజూర్ నగర్ క్రైమ్,మే 25 , ప్రభాతవార్త :**



న్యాయం కోసం బాధితుల తరఫున పనిచేసే లాయర్లపై దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తీవ్ర ముప్పు అని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. వి రమణా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జక్కుల వీరయ్యలు అన్నారు.ఇటీవల హైదరాబాదులో సీనియర్ న్యాయవాది మొయినుద్దీన్ ను వాహనంతో ఢీ కొట్టి హత్యచేసిన దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బార్ అసో సియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాయర్ల పై దాడులు న్యాయవ్యవస్థ స్వేచ్ఛను ప్రజల హక్కులను కాలరాయడమే అని అన్నారు. న్యాయవాదులకు సరైన రక్షణచట్టాలు లేకపోవడం వల్ల ఇటువంటి దాడులు తరచూ జరుగుతున్నాయని న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం కొత్త చట్టాలు చేయాలని కోరారు . మొయినుద్దీన్ ను హత్య చేసిన దోషులను వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు లో విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో లైబ్రరీ సెక్రటరీ ధూళిపాళ శ్రీనివాస్ , గేమ్స్ , కల్చరల్ సెక్రటరీ రామావత్ అడవి రాముడు, న్యాయవాదులు చనగాని యాదగిరి, పసుపులేటి వీరు, రామినేని వెంకటేష్, ఉదారి యాదగిరి, పెండెం సాయి, సాముల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు

**మేళ్ళచెర్వు మే 25 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో సోమవారం సంధర్భముగా శ్రీస్వయంభూశివలింగమునకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభి షేకములు, బిల్వార్చనలు, అన్నాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మరణభజనా కార్యక్రమాలు, గుడిసేవలు, అన్నప్రసాదవితరణ, వివిధ పూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సాయిమహేశ్ శర్మ, కూనెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## కేంద్రం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వ్యతిరేకంగా నిరసన

**హుజూర్ నగర్ టౌన్, మే 25, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సోమవారం హుజూర్ నగర్ ప్రధాన రహదారిపై ఆందోళన చేసి అనంత రం ఆయన మాట్లాడుతూ కేంద్రం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి అన్ని వర్గాల ప్రజలపై మోయలేని భారం మోపిందని విమర్శించారు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర నామమా త్రంగా ఇస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. అన్ని రకాల విత్తనాలను ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచా లని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం డాక్టర్ స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, జక్కుల రమేష్, ఎల్లా వుల రమేష్, అంజయ్య, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు

## త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

**హుజూర్ నగర్ టౌన్, మే 25, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డు లలో త్రాగునీటి ఎద్దడి లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ కు మంచినీరు అందించే బేత వోలు వాటర్ పైప్ లైన్ ప్రాంతాన్ని ఆయన మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ హుజూర్ నగర్ పట్టణ ప్రజ లకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేప ట్టాలని ఆదేశించారన్నారు. అనేక ఏళ్లుగా హుజూర్ నగర్ గ్రామ పంచాయతీ గా ఉన్న నాటి నుంచి పట్టణానికి బేతవోలు పైప్ లైన్ ద్వారా త్రాగునీరు వస్తుందన్నారు. గత 6 సంవత్సరాలుగా వాటర్ లైన్ తరచూ లీకేజీ అయ్యి తీవ్ర తాగునీ టి సమస్యను ఎదుర్కొంటున్నా మని అన్నారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి, వాటర్ లైన్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారని శిథిలావస్థలో ఉన్న బేతవోలు వాట ర్ పైప్ లైన్ పూర్తిస్థాయి మరమ్మ తులు చేసి పట్టణంలో ప్రతి వార్డుకి తాగునీరు సమృద్ధిగా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఏఈ వినోద్, కౌన్సి లర్లు సంపత్ రెడ్డి వల్లపు దాసు కృష్ణ, నాయకులు దగ్గుపాటి బాబూరావు, ఎరగాని మురళి నర్సి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అడుగులు

**రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

ఊరు చిన్నదైనా ఉపాయం పెద్దది అన్నట్లుగా దేశంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నట్లు రాజాపేట మండలం బసంతాపురం గ్రామ సర్పంచి నిండు రత్నమాల సత్తిరెడ్డి స్పష్టం చేశారు. అందుకోసం గెలిచిన మొదటి రోజు నుండి గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు అడుగులు వేస్తూనే ఉన్నారు. ఉప సర్పంచి, మిగతా ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఇతర పార్టీల నాయకులతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ప్రత్యేక నిధులు మంజూరితోపాటు, పనులను చేపట్టారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రియ శిష్యుడిగా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న మెండు భాస్కర్ రెడ్డి తన తల్లి మెండు రత్నమాలను భారీ మెజారిటీతో గెలిపించుకుని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం



శ్రమిస్తున్నాడు. ఎం బి ఆర్ ఫౌండేషన్ ద్వారా మూడుసార్లు ప్రత్యేకంగా వైద్య శిబిరాలను, గ్రామానికి ఉచిత ఏర్పాటు చేశారు . అంతే కాకుండా గ్రామ ప్రజలకు ఉచిత మంచి నీటి ఏర్పాటు కోసం ఎంబియర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసారు. దీంతో గ్రామ ప్రజలకు ఉచిత మంచి నీటిని మెండు భాస్కర్ రెడ్డి అందజేస్తున్నారు. తన తల్లి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ బాధ్యతలను భుజాలపై వేసుకొన్న మెండు భాస్కర్ రెడ్డి సిసి రోడ్ల ఏర్పాటు, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు, రేషన్ షాప్ సబ్ సెంటర్, మహిళా సంఘ భవనం మంజూరు, రైతులకు ప్రత్యేకంగా 33 కెవి లైన్ ఏర్పాటు, ఇండ్ల మధ్య వున్న కరెంట్ లైన్ సరి చేయడం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరీ చేసుకున్నారు.



ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమం నిర్వహించడం, తాగు నీరు, వీధి దీపాల ఏర్పాటు, ప్రతి సోమ, గురు వారాల్లో చెత్త తొలగింపు కొనసాగుతుంది. కుల సంఘాలకు సేవా సహకారం అందించడం, అంతేకాకుండా పెళ్లి అయిన వారికీ నగదు అందజేత, యువతకు ప్రోత్సాహం ఇస్తూ ప్రతి సంక్రాంతి పండుగ సమయంలో కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించి ఐదు వేల రూపాయల నగదు బహుమతి అందజేయడంతో పాటు యువకుల పుట్టినరోజు సమయంలో వారికి గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పే కొత్త సాంప్రదాయాన్ని మెండు రత్నమాల ఆధ్వర్యంలో భాస్కర్ రెడ్డి నిర్వహిస్తున్నారు. మృతి చెందిన పేద కుటుంబాలకు సహకారం అందజేస్తున్నారు.

# నక్షబాట మూసివేత పై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**,రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని బొందుగుల సర్వే నెం. 141, 142 లలో యూఎస్ఎంమైసిటీ యజమాన్యం వెంచర్ ఏర్పాటు చేసి జిల్లా సరిహద్దు వరకు నక్షాబాట ను మూసి వేసిందని,యూఎస్ఎంమైసిటి వెంచరు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొనగలరని ఎమ్మార్పీఎస్ మండల అధ్యకుడు గొల్లూరి ప్రభాకర్ సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసారు. బొందుగుల గ్రామంలోని సర్వే నెం. 141, 142 లలో బొందుగుల గ్రామం నుండి జిల్లా సరిహద్దు గల వరకు నక్షాబాట కలదు. ఇట్టి నక్ష బాటల విలేజ్ మ్యాప్ లో ఉందన్నారు . కాగా బొందుగుల గ్రామ రెవెన్యూలోని సర్వే నెంబర్లు 141,142 గల భూమిని యూఎస్ఎంమైసిటీ వెంచర్వరు కొనుగోలు చేసి ఇట్టి భూమిలో గల ప్రజలు నడిచే నక్ష బాట కబ్జాచేసి, హద్దులు చెరిపివేసి, చుట్టూ ఫెన్సింగ్ వేసి ప్రజలు నడిచే బాటను 3 సం ల నుండి అక్రమంగా కబ్జా చేసి ప్రజలు వెళ్ళకుండా వెంచర్ యజమాన్యం ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ దారిని మూసివేసారన్నారు . కబ్జాచేసిన దారిలో గంధం చెట్లు సాగుచేస్తున్నారని, ప్రజలు అక్కడికి వెళ్లితే వెంచర్ సిబ్బంది ప్రజలను అడ్డుకుంటూ, ప్రజలపై దాడులు చేస్తున్నారని, అక్రమంగా కబ్జాచేసిన దారిని ప్లాట్లు చేసి, కొనుగోలుదారులకు విక్రయిస్తూ వారిని మోసం చేస్తున్నారన్నారు. బొందుగుల విలేజ్ మ్యాప్లో గల నక్ష బాటను కబ్జా చేసి సరిహద్దులు మూసివేసి, ప్రజలను నడవనీయకుండా దాడులు చేస్తూ అట్టి వెంచర్ అనుమతులను నిలిపివేసి, ముందు జాగ్రత్త చర్యలు పాటించకుండా అనుమతులు ఇచ్చిన అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని, రెవెన్యూ అధికారులు గుర్తించిన నక్షబాటను వెంటనే పున: రుద్దరించలరని కోరారు.

## మొల్లగూడెంలో మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన

**రాజాపేట మే 25 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని మల్ల గూడెం గ్రామం లో ప్రభుత్వం 10 లక్షల వ్యయంతో మంజూరు చేసిన మహిళా సహకార సంఘం భవనాన్ని ఆదివారం ఎంపీడీవో సూపర్డెంట్ అల్లం ఇన్నారెడ్డి, గ్రామ సర్పంచ్ జెన్నపల్లి బాలరాజు రెడ్డి , ఉప సర్పంచ్ రెడ్డబోయిన కవిత, వార్డు మెంబర్లు



మహిళా సంఘాలు గ్రామ పెద్దలు మండల పార్టీ అధ్యక్షులు వివిధ రాజకీయ ప్రముఖులు, మండల పరిషత్ అధికారు లు మండల రెవెన్యూ కార్యాలయ అధికారులు గ్రామ సెక్రెటరీ, గ్రామ ప్రజలు పాల్గొని శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అల్లం ఇన్నారెడ్డి, పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో రమేష్ పీహెచ్.డీ

**రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన గౌర బక్కయ్య కమల దంపతుల కుమారుడు , హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి రమేష్ గౌర డాక్టరేట్ (పీహెచ్.డీ.) పట్టాకు అర్హత సాధిం చారు. ఖిమెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్టేట్ వంటి క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధిఖి అనే అంశంపై ఆయన పరిశోధన నిర్వహించి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ రమేష్ గౌర చేసిన పరిశోధన, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల తయారీలో సమర్థవంతమైన, సురక్షితమైన ఆర్థికంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆయన నాలుగు కీలక క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) కోసం నూతన, విస్తరించదగిన ప్రక్రియలను అభివృద్ధి చేసి, దిగుబడి పెంపు, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక సాధ్యతను గణనీయంగా మెరుగుపరిచినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా, మెథిమజోల్ కోసం క్వాలిటీ బై డిజైన్ ఆధారిత పటిష్ట ప్రక్రియ, లెవోడోపా కోసం సరళీకృత రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం ఆప్టిమైజ్ చేసిన బహుళ దశల మార్గం, అలాగే వారెనిక్లిన్ టార్ట్రేట్ కోసం నైట్రోసమైన్ రహిత మార్గాన్ని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. అధునాతన విశ్లేషణ పద్ధతుల మద్దతుతో ఆయన చేసిన ఈ పరిశోధన, ఔషధ తయారీ రంగానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తూ, ప్రాసెస్ కెమిస్ట్రీలో కీలక పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ రమేష్



గౌర పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు అభినందనలు తెలిపారు. సొంత మండలం రాజాపేట స్వగ్రామం పారుపల్లి లో ప్రజలు కుటుంబ సభ్యులు బంధువులు సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. రమేష్ గౌర తో పారుపల్లి గ్రామానికే కాకుండా రాజపేట మండలానికి, యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు రాష్ట్రంలో, దేశంలో వచ్చిందని అన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

### బీర్ల ఫౌండేషన్ సాయం

**రాజాపేట మే 25 ప్రభాతవా**

బీర్ల ఫౌండేషన్ నుండి రాజాపేట మండలం నమిల గ్రామంలోని పోచంగల్ల కృష్ణ, సర్పంచ్ పులి రాజు ల తరఫున 3000 రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వార్డ్ సభ్యులు మల్లేశం, సర్పంచ్ పులి రాజు లున్నారు.

### పైప్ లైన్ పనులు ప్రారంభం

**రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

రాజాపేట మండలం నర్సాపురం గ్రామంలో ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో నూతనంగా గ్రామపంచాయతీ పైపులైను పనులను సోమవారం ప్రారంభించారు. పాత దుర్గమ్మ గుడి నుండి కొత్త దుర్గమ్మ గుడి వరకు, డంపింగ్ యార్డ్ నుండి పెద్దమ్మ గుడి వరకు పైపులైను పనులు ప్రారంభమయ్యాయి . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎమ్మా శిరీష నాగరాజ్, గ్రామ కార్యదర్శి దండేలక్ష్మణ్, ఉప సర్పంచ్ నారపాక కరుణాకర్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. నర్సాపురం గ్రామానికి చేస్తున్న సేవలకు ఎమ్మెల్యే కి నర్సాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

### పోషకాహారం పై అవగాహన.....

**రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని నమిల 1 అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషకాహార పై అవగాహన కల్పించి వంట చేసారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పులి రాజు, అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మ, ఆశాలు, ఏఎన్ఎం లు, గర్భిణీ బాలాంతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు



**తుర్కపల్లి, మే 25 ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొలత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ పుట్ట సాయిలు అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల దాన్యం తరలింపుకు లారీలు రావడం లేదని ,ఉన్నతాధికారులు స్పందించి లారీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో అక్రమ మట్టి లారీలను ఒక్కరోజు కేటాయిస్తే సెంటర్లో వడ్లను తగ్గించవచ్చని ఇట్టి సమస్యను అధికారులు త్వరగా స్పందించి పరిష్కరించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండబోయిన శ్రీశైలం దాసరి కొండల్, ఉడత రాజు, చిన్న రాజు చింటూ, లకావత్తు లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసువాలి

**రాజాపేట, మే 25 ప్రభాతవార్త**

సోమవారం చల్లూరు గ్రామం లోఏర్పాటుచేసిన టీబీ వైద్య శిబిరాన్ని సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య ప్రారంభించారు. టీబీ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్ లను అందరూసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందని పేర్కొన్నారు. బిపి,, షుగర్,క్యాన్సర్,టీబీ పరీక్షలు చేసి మందులు అందజేశారు . ఈ కార్యక్రమంల 136 మందికి టీబి స్క్రీనింగ్ చేశారు అందులో 96 మందికి ఛాతి ఎక్సరే తీశారు. ఈ కార్యక్రమం ల డాక్టర్ మోసెస్ రాజ్, హెల్త్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ భీకు నాయక్, సూపర్ వైజర్ ప్రేమలత , మానస హెల్త్ అసిస్టెంట్ మాధవి జిల్లా టీబి సూపెర్వైసోర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం,చేయకుండా,పరిష్కరించాలి

**సూర్యాపేట, మే 25, ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపీఎస్ పిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఎస్పి ప్రత్యక్షంగా కలిసి వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పి గ ప్రతి ఒక్క బాధితుడి సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎస్పి గారు తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు




# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**ప్ర సూర్యాపేట, మే 25, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 54 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డీపీఓ 5, ల్యాండ్ రికార్డ్స్ 4, డిడబ్ల్యుఓ 3, మిగిలిన 19 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్డిఓ సన్యాసయ్య, హౌసింగ్ పీడీ సిద్ధార్థ్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు

## పాలిటెక్నిక్ కళాశాలలో హెల్ప్ లైన్ సెంటర్

**తిరుమలగిరి మే 25 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు పాలీసెట్ తదితర పరీక్షల కౌన్సిలింగ్ కోసం హెల్ప్ లైన్ సెంటర్ మంజూరైనట్లు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ యంజాల సత్తయ్య తెలిపారు. పాలీసెట్, ఈసెట్, పీఏపీ సెట్, ఐసెట్ తదితర పరీక్షల కౌన్సిలింగ్ కు ఈ సెంటర్ ను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈనెల 27న పాలీసెట్ మొదటి విడత అడ్మిషన్ ప్రక్రియతో హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభమవుతుందన్నారు. పాలిసెట్ కు అర్హత పొందిన విద్యార్థులు మొదటి విడత కౌన్సిలింగ్ కు ఈనెల 27 నుంచి 31 వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. 29 నుంచి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించుకొని, జూన్ 3 వరకు ఆప్షన్స్ ఇచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులకు

### గుది బండగా మారనున్న వ్యవసాయ విద్యుత్..



**తుంగతుర్తి. మే 25. ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆర్ డి ఎస్ ఎస్..( రివ్యాంపుడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) ప్రీ.పెయిడి మీ టర్ల విధానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయానిప్రయత్నం చేస్తుంది అని ఈ విధానం వలన లక్షలాది మంది రైతాంగానికి వ్యవసాయ విద్యుత్ అనేది గుదిబండగా మారనుందని మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్ మోటార్ కనెక్షన్ కోసం ఇప్పుడొస్తున్న ప్రభుత్వ సబ్సిడి పూర్తిగా ఎత్తి వేసి మొత్తం అయ్యే ఖర్చు రైతు నెత్తినమోపబడుతుందని అన్నారు .ఉచిత విద్యుత్ అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే రద్దు చేస్తుందని అన్నారు. రెండువందల యూనిట్లు ఫ్రీ గా పొందే గృహ వినియోగ దారులుగా ఉన్న పేద మధ్య తరగతి చెందిన ప్రజలందరూ ముందుగానే డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురిస్తుందని గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా లొంగకుండా తాను రాష్ట్ర రైతాంగానికి మోటార్లవద్ద మీటర్లు బిగించేది లేదని తెగేసి చెప్పడం జరిగిందని అని అన్నారు. అట్లాంటి నాయకుని ప్రభుత్వాన్ని పోగొట్టుకొని రేవంత్ రెడ్డి మాటలు విని ఓట్లేస్తే ప్రజల రైతుల పాలిట గుదిబండలాగాగ మారారని అన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక, రైతు రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ, బిజెపి ప్రభుత్వాలకు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.. రైతులకు ,ప్రజలకు, భారమయ్యే ఆర్ డి ఎస్ ఎస్ కేంద్ర విద్యుత్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గాజుల యాదగిరి, గోపగాని రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న సామాజిక న్యాయం

**తుంగతుర్తి. మే 25. ప్రభాతవార్త**

ఈనెల 29న మోత్కూరులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా ఎన్నికైన ప్రత్యేక తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మనమరాలు చిట్యాల స్వాతి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మలకు నిర్వహించే సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సన్మాన సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున



హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బికోజి,జిల్లా నాయకులు రేగటి రవి, సుంకరి జనార్ధన్,రేగటి వెంకటేష్, పొన్నాల సృజన్ దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, గంగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అమరవీరులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

**తుంగతుర్తి . మే 25.. ప్రభాతవార్త**

రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని బిసి సంఘం రాష్ట్ర నాయకులు కోతి రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ పోరాట గుర్తింపు కమిటీ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ గుర్తింపు కలిగేలా చూడాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో వికలాంగులైన వారిని గుర్తించి వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలకు దూరమై 60 సంవత్సరాలు పైబడి ఉన్నవారికి నెలకు పదిహేను వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని 40 సంవత్సరాలు దాటిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను అన్ని కోణాల్లో ఆలోచించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు.

## సీతారాంపురానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### : కలెక్టర్ కు గ్రామస్తుల వినతి

**జాజిరెడ్డిగూడెం, మే 25 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామం సీతారాంపురానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్కు వినతిపత్రం అందజేశారు. అర్వపల్లి గ్రామంలో దేవాదాయ భూములు ఉన్నాయనే కారణంతో మొదటి విడతలో ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సీతారాంపురంలో ఎస్సీ దళిత కుటుంబాలు, బీపీఎల్ కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయని, వారి వ్యవసాయ పట్టా భూములు గుట్టలకు ఆనుకుని ఉండటంతో ప్రస్తుతం దేవాలయ భూముల్లో నివాసం ఉంటున్నామని తెలిపారు. తమ పరిస్థితిని గుర్తించి మొదటి, రెండవ విడత కోటాలను కలిపి అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తహసీల్దార్ శ్రీకాంత్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు

## పోషకాహారం , మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఫుడ్ మేళా ప్రారంభించిన కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా, శిశు, వికలాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కలెక్టరేట్ సముదాయంలో తొలి రోజు నిర్వహించిన ఫుడ్ మేళాను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రారంభించి మహిళల ఆరోగ్యం, భద్రత, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ మహిళలతో ప్రతిజ్ఞ చేయించి, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి పెట్టాలని సూచించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించేలా మహిళలు తయారు చేసిన పలు వంటకాలను పరిశీలించిన ఆయన, వాటి తయారీ విధానం, ఉపయోగించిన పదార్థాలు, పోషక విలువలపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబంలో పోషకాహారం ప్రాధాన్యత పెరగాలని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, బాలికలు సరైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. అనంతరం భువనగిరి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఎనీమియ ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలకు 25 మంది గర్భిణీలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళల్లో



రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అధికారులు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, డీఆర్ఓ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, జిల్లా వైద్యాధికారి మనోహర్, సీడీపీవోలు వెంకటరమణ, శైలజ, స్వరాజ్యం, యామిని, మహిళా సాధికారత బృందం సభ్యులు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు




## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**తిరుమలగిరి మే 25 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయం లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీకి చెందిన 15 వార్డులలోని మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సమావేశం నిర్వహించారు."ఇందిరా మహిళా శక్తి" పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.మహిళా సంఘాలలో లేని పేద మరియు నిరుపేద మహిళలను గుర్తించి కొత్తగా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయడం, వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి జీవనోపాధులను మెరుగుపరచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ, సబ్సిడీ గ్యాస్ మంజూరు, ఇందిరమ్మ గృహాల మంజూరు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన మహిళకు చేరవేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మహిళా సంఘాలు ఐక్యంగా పనిచేసి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు." కోఆర్డినేటర్ శ్రీమతి రేణుక, వార్డు కౌన్సిలర్ శ్రీమతి గీత , రిసోర్స్ పర్సన్లు మరియు మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి తీసుకెళ్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

**సూర్యాపేటరూరల్ , మే 25 (ప్రభాత వార్త)**

: సూర్యాపేట పట్టణ శివారులో గంజాయి విక్రయానికి తీసుకెళ్తున్న ఇద్దరు యువకులను పట్టుకున్నట్లు రూరల్ సీఐ రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం శాంతినగర్ శివారులోని మూసీ కాల్వ సమీపంలోని వేమారెడ్డి ఫాం హౌస్ వద్ద ఎస్ఐ ఎన్. బాలునాయక్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాసాయిగూడెం గ్రామానికి చెందిన అండెం రాకేష్ అలియాస్ బుల్లెట్ (21), శాంతినగర్ విజయ్ కాలనీకి చెందిన అమరగాని లోకేష్ అలియాస్ లోకి (20) మోటార్ సైకిల్‌పై గంజాయి తీసుకుని సూర్యాపేటలో విక్రయించేందుకు వెళ్తున్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా వారిని చూసి పరారయ్యేందుకు ప్రయత్నించగా పోలీసులు



వెంటాడి పట్టుకున్నారు.ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో వారి వద్ద నుంచి 1 కిలో 260 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. అనంతరం నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు

## గ్రామ ప్రజల ఆరోగ్య శ్రేయస్సే మా ప్రధాన లక్ష్యం

**"సంస్థాన్ నారాయణపురం మే 25 ప్రభాతవార్తానారాయణపురం**



మండలం అల్లందేవిచెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం "పల్లె దవాఖాన" ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పల్లె దవాఖానకు డాక్టర్ శారదను వైద్యురాలిగా నియమించబడగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రవీనా ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ గత పంచాయతీ పాలక వర్గం పదవీకాలంలో నాటి మునుగోడు మాజీ ఎమ్మెల్యే అయిన, ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధించినందుకు గుర్తింపుగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణం చేపట్టబడిందన్నారు. అనంతరం ఈ భవనాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంగా వినియోగించగా, నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం అనంతరం ఖాళీగా ఉన్న ఈ భవనాన్ని ప్రస్తుత సర్పంచ్ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని పల్లె దవాఖానగా కేటాయించి ఈరోజు ప్రారంభించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉన్నదన్నారు. మా గ్రామంలో ఉన్న పల్లె దవాఖానకు డాక్టర్ని కావాలని మేము విజ్ఞప్తి చేసిన వెంటనే మా గ్రామానికి వైద్యురాలిని నియమించిన వైద్యశాఖ అధికారులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర్ల కవితా స్వామి యాదవ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి, వార్డు సభ్యులు వంటల సువర్ణ, గణేష్ యాదవ్, సుర్వి వినోద్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, గోధుమగడ్డ భవాని లింగారెడ్డి, ఏఎన్ఎం ఆండాలు, ఆశా వర్కర్లు సుర్వి లావణ్య,డి.సరిత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుర్వి అలివేలు,గ్రామ ప్రజలు అంతటి సురేష్ గౌడ్, సుర్వి రవి గౌడ్,సుర్వి కృష్ణ గౌడ్ అంతటి అంజయ్య గౌడ్ సుర్వి నరసింహా గౌడ్ అంతటి అంజయ్య గౌడ్ సురవి రామాంజనేయులు గౌడ్ గుండు జంగయ్య గౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్

**జాజిరెడ్డిగూడెం, మే 25 (ప్రభాత వార్త):**



అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొబైలైజేషన్ ఎయిడ్ సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు మండలంలో క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని సంబంధిత రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ల్యాబ్, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేయడంతో పాటు ఆరోగ్య కేంద్రంలో జరిగిన రెండు సహజ కాన్పులను పరిశీలించి అభినందించారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్ధ, వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం అధికారి సుధాకర్, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, కామేశ్వరరావు, సూపర్వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, మాధవి, కలమ్మ, టిబి మోడల్ పర్సన్ వీరయ్య పాల్గొన్నారు

## ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, (ప్రభాత వార్త)**

మండలాన్ని ప్రాధాన్యత క్రమంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నారాయణపూర్ మండల కేంద్రంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని, రూ. 17 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రజక కమ్యూనిటీ భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామితో పాటు పలువురు



ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఇంటి మహాలక్ష్ములు మహిళలను ప్రతిఒక్కరు గౌరవించాలి

**మేళ్ళచెర్వు మే 25 ప్రభాతవార్త:**

మండలములోని అన్ని గ్రామాలలో సోమవారం మహిళా సమభావన సంఘాల ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికా మహిళా వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా రేవూరులో, కందిబండలో గ్రామ మహిళా సమాఖ్య సంఘబంధం నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సంధర్భముగా గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ (యస్.ఇ.ఆర్.బి.) అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బొల్లెం పంగు సుధాకర్ మాట్లాడుతూ మహిళలు ఇంటి మహాలక్ష్ములు అని మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించడం మన భారత సంప్రదాయమని అన్నారు. మహిళా సంక్షేమం, స్వయం సంఘాల అభివృద్ధి, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల వెంపు మహిళా సంఘాల ఆర్థిక సాధికారిత వృద్ధ మహిళల సంక్షేమం, మహిళాసంఘాల భవనాల నిర్మాణములు బాల్య వివాహాముల నిర్మూలన గురించి ముఖ్యంగా మహిళల సంక్షేమము గురించి సుధీర్ఘంగా వివరించి మాట్లాడారు. మండలములో



ఉన్న 750 సమభావన సంఘాలు, 23 గ్రామ మహిళా సమాఖ్య సంఘ బంధాలు, మండల మహిళా సమాఖ్య సంఘమిత్ర సభ్యులంతా మహిళా వారోత్సవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమాలలో రేవూరు సర్పంచ్ జువ్వెనబోయిన గురవయ్య యాదవ్, ఉపసర్పంచ్ ఓరుగంటి దుర్గాభవానీ, కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, కందిబండ సర్పంచ్ గాయం త్రివేణిగోపిరెడ్డి, ఉపసర్పంచ్ రాగుల లింగయ్య, కార్యదర్శి షేక్ రశీద్ తో పాటు ప్రజాప్రతినిధులు, పెద్దసంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారి తోనే భూగర్భ జలాల పెంపు

**కట్టంగూర్, మే 25, ప్రభాతవార్త,**



ప్రజల సమిష్టి భాగస్వామ్యంతోనే వర్షపు నీటిని నిల్వ చేసి, భూగర్భ జలాలను పెంపొందించుకోగల మని ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారి (ఏపీఓ) కడెం రామ్మోహన్ అన్నారు. ఖీజల్ సంచయ్ జన్ భాగీదారిఖీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ముత్యాలమ్మగూడెం, పిట్టంపల్లి, భాస్కర్ల బాయ్ గ్రామాలలో కళాజాత బృందం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు నీటి సంరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీఓ రామ్మోహన్ మాట్లాడుతూ వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ప్రతి ఒక్కరూ నీటి నిల్వ నిర్మాణ పనులను చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ఉచితంగా చేపల చెరువుల తవ్వకం, పత్తి కుంటలు, వరద కట్టల నిర్మాణాలు చేపడుతోందని తెలిపారు. అలాగే గ్రామాల్లోని చెరువుల పూడికతీత పనులను కూడా వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇళ్లలో వాడిన వృథా నీరు రోడ్లపైకి రాకుండా, భూమిలోకి ఇంకిపోయేలా చేసేందుకు ప్రభుత్వం ఉచితంగా ఇంకుడు గుంతలను నిర్మించి ఇస్తుందని, ఈ అవకాశాన్ని కూలీలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కళాజాత బృందం సభ్యులు ఆటపాటల ద్వారా నీటి ఆవశ్యకతను కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ టి.ఎ. రమణ, ప్లాంటేషన్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, వార్డు మెంబర్లు వాణి, యాదగిరి, మోనిక, ఉపాధి హామీ హక్కుదారులు (కూలీలు) పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే కళాజాత బృందం సభ్యులు వేముల పుష్ప, లతీఫ్, ధనశేఖర్, వసంత, నిర్మల, సునీత పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు.

## ఆలయ అభివృద్ధి కొరకు ప్రత్యేక సమీక్షా సమావేశం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 25**

దక్షిణ కాశీగా భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నటువంటి నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి క్షేత్ర ప్రాశస్త్యాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని నూతన పాలకవర్గం చైర్మన్,సభ్యులు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో ఈనెల 11న ఏర్పడినటువంటి నూతన పాలకవర్గం చైర్మన్, సభ్యులు ప్రమాణస్వీకారం అనంతరం సోమవారం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో ఆలయ కార్య నిర్వాణ అధికారి మోహన్ బాబుతో కలిసి తొలి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వారాల రమేష్ మాట్లాడుతూ గతంలో తలెత్తినటువంటి ఆరోపణలకు ఎటువంటి తావు లేకుండా పూర్తి నిబద్ధతతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని, స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని, దాతలు, భక్తులు తమకు సహకరించాలని కోరారు. అమావాస్యనాడు జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యం పారిశుద్ధ్య పనులు మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ



రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెల్లవారుజామున జరుగు నిజాభిషేకమును నిజాభిషేకంలో పాల్గొనడానికి సామాన్య భక్తులకు కూడా అందుబాటులో ఉండే విధంగా టికెట్ రుసుము తోనే అభిషేక సామాగ్రి,శేష వస్త్రాలు, ప్రసాదాలు అందించేందుకు ప్రతిపాదనలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దేవాలయాన్ని సందర్శించినప్పుడు భక్తులకు పూర్తి ఆధ్యాత్మిక భావన కలిగే విధంగా పరిసరాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గం చైర్మన్, సభ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి శాల్వాలతో ఘనంగా సన్మానించారు.సమావేశంలో ధర్మకర్తలు కంబాలపల్లి మల్లేష్,యాదగిరి, రఘునాథ్, సంపత్ కుమార్, రంగా శ్రవణ్, మహేష్, లక్ష్మయ్య,నల్ల అనిత, దేవాలయ సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, నరేష్, ధోనీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ లింగయ్యని పరామర్శించిన యాదవ సంఘం నాయకులు

**హుజూర్ నగర్ రూరల్, మే 25, ప్రభాతవార్త:**

అనారోగ్య కారణాలతో విశ్రాంతి తీసుకుంటున్న లక్కవరం గ్రామ సర్పంచ్ గౌవిని లింగయ్య యాదవ్ ను హుజూర్‌నగర్ నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు,కౌన్సిలర్ జక్కుల మల్లయ్య యాదవ్ సోమవారం పరామర్శించారు. లింగయ్య యాదవ్ కు ఇటీవల కాలు విరగటంతో ఆపరేషన్ అనంతరం ఇంటికి చేరుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న యాదవ సంఘం నాయకులు ఆయన ఇంటివద్ద పరామర్శించి ఏ అవసరం వచ్చినా కుల సంఘం అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమమలో హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభయ్య యాదవ్, నాగరాజు, దుగ్గి నరసింహారావు, యల్లావుల గురుమూర్తి,ముక్కెర్ల మట్టయ్య, నాగరాజు, జక్కుల జయరాం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ సైదిరెడ్డిని సన్మానించిన ముస్లిం మైనార్టీలు

**నేరేడుచర్ల మే 25 ప్రభాతవార్త**




నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ ఏ సైదిరెడ్డిని సోమవారం ముస్లిం మైనార్టీలు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఎస్ ఐ ని సన్మానించిన వారిలో మైనార్టీ అధ్యక్షులు ఎండి ఖాదర్ పాషా, కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ మాజీ కౌన్సిలర్ సయ్యద్ భాష మాజీ మైనార్టీ అధ్యక్షులు మీరా , హుస్సేన్ పెద్ద మసీద్ అధ్యక్షులు ఇబ్రహీం హాఫిజ్ హాసన్ మాజీ లారీ అధ్యక్షులు కరిముల్లా ముస్లిం మైనార్టీలు ఉన్నారు

## మహిళలు అని రంగాల్లో రాణించాలి

**హుజూర్ నగర్ టౌన్, మే 25, ప్రభాతవార్త :**



మహిళలు ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళా సమాఖ్య సర్వసభ్య సమా వేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడు తూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. మహిళలకు బ్యాంకులు తక్కువ వడ్డీకి ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించుకొని ఎదగాలని సూచించారు. మున్సిపాలిటీ మప్మాస్ సిబ్బంది పట్టణంలో అర్హులైన మహిళలను గుర్తించి వారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కమిషనర్ బి శ్రీనివాస్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్, ల సాయి కృష్ణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రావినూతల ఇందిరమ్మ, వరలక్ష్మి, నందిగామ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

## సంఘ బంధం భవనం ప్రారంభం

**గరిడేపల్లి, మే 25, ప్రభాతవార్త :**



మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో సోమవారం సంఘ బంధం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధులు 10 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించారు. సంఘ బంధం పరిధిలోని సమ భావన సంఘాలకు చెందిన మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు పడుతుండగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా ఈ భవనాలను నిర్మించింది. దీంతో సమ భావన సంఘం మహిళలు సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు తొలగిపోయినట్టే. సలహాన సంఘాల మహిళలకు ఈ నూతన భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య, మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మేగల మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేణుక, సీసీ సైదులు, వివో ఏ ల అధ్యక్షురాలు పత్తిపాటి రేణుక, వివో ఏ కందల వెంకన్న, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలే

**.ఆరుగాలం శ్రమించి అమ్మకానికి నిరీక్షించి**

**!వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్న రైతన్నలురైతులను పట్టించుకునే వారేరి**

**బీబీనగర్ మే 25 ప్రభాతవార్త:**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న వారు లేరని వాపోతున్నారు. మండల వ్యాప్తంగా యాసంగి సీజన్ లో ధాన్యం సేకరణ నత్త నడకన కొనసాగుతున్నది. రైతన్నలు పంటను అమ్ముకునేందుకు నానా కష్టాలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే అక్కడి అధికారులు కాంట్రాక్ట్ చేయకపోవడంతో కుప్పల వద్దే రోజుల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తున్నది. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు విక్రయించేందుకు అన్నదాతలు ధాన్యాన్ని తీసుకుపోగా కొనుగోళ్లు సక్రమంగా సాగకపోవడంతో ఎక్కడ చూసినా ధాన్యం రాశుల కుప్పలే కనిపిస్తున్నాయి. రైతులు వడ్లను ఆరబెట్టి క్లీనింగ్ చేసి తూకం ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూస్తున్నారు. సోమవారంతో రోహిణి కార్తి మొదలైనది. ఏ సమయంలో అకాల వర్షాలు కురుస్తాయో అన్న ఆందోళనలతో రైతులు హరిగోసపడుతున్న ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదు. నైరుతి రుతుపవనాలు రావడంతో మండలంలో కొన్ని చోట్ల వర్షాలు కురిసాయి. దీంతో అన్నదాతలు మరింత ఆందోళన వ్యక్తం అవుతున్నది. ఇప్పటికే కొంతమంది రైతులు కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు కాయడం ఇష్టం లేక వ్యాపారులకు తక్కువ ధర వచ్చిన



విక్రయించిన నష్టపోతున్నారు అధికారులు స్పందించి అధిక వర్షాలు పడక ముందే వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని రైతుల కోరుతున్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**



కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల నేటి నుండి 31వ తేదీ వరకు జరిగే మహిళా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో కుకింగ్ కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు హెచ్ బి టెస్ట్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సంక్షేమ పథకాల లబ్దిదారుల నుంచి పారిశ్రామికవేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా ఎదిగేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అంతకుముందు మహిళా వారోత్సవాలు భాగంగా గ్రామ సమాఖ్యలోని నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయా కార్యక్రమంలో ఏపియం మీనా, సీసీలు శ్రీలత, నర్మదా, పరుశరాం, సమతా, అంగన్వాడి టీచర్లు హేమలత, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకు వారోత్సవాలు దిక్సూచి

**మహిళా వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**



మహిళల సాధికారత, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబనపై అవగాహన కల్పించేందుకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య, ఆరోగ్యం, ఉపాధి, చట్టపరమైన అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళా వారోత్సవాల ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా మహిళా ఆరోగ్య శిబిరాలు, బాలికల రక్షణపై అవగాహన సదస్సులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, మహిళా హక్కులపై చర్చలు, యువతులకు కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అదనంగా మహిళలపై జరుగుతున్న వేధింపుల నిరోధం, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, బాల్య వివాహాల నివారణ, పోషకాహారంపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ మహిళా సంక్షేమం కుటుంబాభివృద్ధికి మూలస్తంభమని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో వారోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఉపయోగం పొందాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

**స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనలు అమలు చేయాలి**

**రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి పద్మ**



**భువనగిరి రూరల్ మే 25 ప్రభాతవార్త**

రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని, జస్టిస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదనలు అమలు చేయాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. సోమవారం రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి పద్మ హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను విరనాడాలని స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన ప్రతిపాదన ప్రకారం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతులు నిరాశ చెందకుండా ఆత్మ స్థైర్యంతో ఉండాలని రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సమావేశానికి ఎలగందుల అంజయ్య అధ్యక్షతన వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లు రాజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# మరో పది రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తాం

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త:**

పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ధాన్యం అమ్ముకోవడానికి పడుతున్న ఇబ్బందులను పరిష్కరించడం కోసం ఎమ్మెల్యే





చొరవ తీసుకొని మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో 12 వేల మెట్రిక్ టన్నుల (3 లక్షల బ్యాగుల) కెపాసిటీ గల ప్రైవేట్ గోదామును రైతుల ధాన్యం నిలువ చేయడానికి పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని చింతలగూడెంలో 28 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, 5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లక్షా యాభై వేల క్వింటాళ్ళ సామర్థ్యం గల ప్రైవేట్ గోదామును రైతుల వరి ధాన్యం నిలువ చేయడానికి తీసుకున్నామన్నారు. వచ్చే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. ధాన్యం సేకరణపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో, ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామన్నారు. ఈసారి చౌటుప్పల్ మండలంలో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు ఎక్కువ ధాన్యం దిగుమతి పెరిగిందని, ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం, హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారంతో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవమే అన్నారు. ఈ విషయమై ప్రభుత్వ పరంగా రైతులకు క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు. రాత్రింబవళ్ళ కష్టపడి రైతులకు సపోర్ట్ గా ఉండాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్న అన్నారు. ఎక్కువ నిలువ సామర్థ్యం ఉన్న ప్రైవేటు గోదాములను కూడా రైతుల కోసం మాట్లాడి తీసుకుంటున్నామని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాలిస్తే అవసరం లేదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

మోటకొండూర్, 25, ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రక్షణసేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మైపాల్ రెడ్డి అన్నారు. రైతు ఆరు కాలాలు రక్తాన్ని చెమటగా మార్చి ధాన్యాన్ని పండిస్తే పండించిన పంటను కల్లాలలో నిలుగుతుంటె రైతు కళ్ళల్లో కన్నీళ్ల దారాలను తలపిస్తు న్నాయి. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రక్షణసేన ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రైతులు పండించిన పంట ఎక్కడ కల్లాలో అక్కడే వడ్ల కుప్పలు ఉన్నాయి. ప్రభుత్వం కొనుగోలు చేసే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తుంది. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం తనకేమి సంబంధం లేదన్నట్లుగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి



ప్రభుత్వం వ్యవహరి స్తుంది. ఈ రాష్ట్రంలో రైతులను హింసించే పాలన నడుస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో దళారులు, రైసు మిల్లర్లు అవినీతి అధికారులు సిండికేట్ అయి ప్రభుత్వం పాలించే నాయకులు చోద్యం చూసినట్లు చూస్తున్నారు. పేరుకే ప్రజాపాలన రాష్ట్రంలో రాజ్యమేలేది అవినీతి పాలన, దళారుల పాలన రాజ్యమేలుతుంది. స్థానిక ఎమ్మెల్యే కనీసం నియోజకవర్గం లో ఉన్న రైతుల సమస్యను పరిష్కరించడంలో ధాన్యం కొనుగోలు చేసే విషయంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే. సైకిల్ యాత్రతో రీల్ షోలకే పరిమితం అయ్యారు తప్ప ఆలేరు ప్రజల కష్టాలను తీర్చడంలో రైతులకు మొండి చెయ్యే. నీళ్లు ఇచ్చాము, ధాన్యం ఎక్కువ పండింది అన్నారు. నీళ్లు ఇచ్చినప్పుడు పంట ఎక్కువ పండుతుందని తెలువదా పండిన పంటను ఏ విధంగా కొనుగోలు చేయాలని ఆలోచన లేకుండా ఉన్న ప్రభుత్వం. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే రైతు పండించిన ధాన్యాన్ని వారం, 10 రోజులలో కల్లాలలో ఒక గింజ ఉండకుండా పూర్తిగా కొనుగోలు చేయాలి. లేని పక్షంలో తెలంగాణ రక్షణ సేన కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సీఎం ఇళ్ల ముట్టడి మంత్రుల ఇల్లు ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్, కౌడే, ఉపేందర్, కానుగంటి శ్రీనివాస్, వడ్డబోయి న ˊ బి క ˊ ఎ ˊ తి , యాదగిరి, చంద్రయ్య, మల్లేష్, శ్రీధర్, బాలమ్మ, నర్సమ్మ, లక్ష్మి, చంద్రమ్మ, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు, రైతులు మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కమిటీ ఎన్నిక

ఆలేరు మే 25 ప్రభాతవార్త :

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్ర స్వామి మాదిగ ,మండల అధ్యక్షులు కందుల నర్సింగరావు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భైరపాక బెంజిమెన్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి సోమవారం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాండ్ర సుధాకర్ , ప్రధాన కార్యదర్శి భైరపాక సందీప్, అధికార ప్రతినిధి గందమళ్ళ ప్రసాద్, ఉపాధ్యక్షులు మారుపల్లి రజనికాంత్ ,కార్యదర్శి గా భువనగిరి అయోధ్య ,సహాయ కార్యదర్శి గా భైరపాక ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా ఎరుకల భాస్కర్ ,మారుపల్లి శ్రీకాంత్ ,భైరపాక



గణేష్, చిట్యాల హరి, సలహాదారులు గా ఎరుకల అశోక్ , గుఱ్ఱం రాంచందర్ లు ఎన్నికయ్యారు. నూతన ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు బాకీ రాములు ,ప్రధాన కార్యదర్శి గా చందేపల్లి ఆనంద్ ,ఉపాధ్యక్షులు సుంచు అలెగ్జాండర్ ,కార్యవర్గ సభ్యులుగా ముస్యాల మల్లయ్య ,కాంద్రు ప్రభాకర్ ,చందేపల్లి అశోక్ ,మారుపల్లి పాండు ,మారుపల్లి ప్రవీన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. మాదిగల హక్కుల సాధన, సామాజిక న్యాయం, వర్గీకరణ అమలు కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థను బలోపేతం చేసి, యువతను ఉద్యమంలో భాగస్వాములను చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మాదిగలకు సముచిత అవకాశాలు కల్పించే దిశగా నిరంతరం ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు

# స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న అవని శృంగేరి మఠం స్వామీజీ

యాదగిరిగుట్ట మే 25, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో పవన్ శృంగేరి మఠం స్వామీజీ అవని శృంగేరి జగద్గురు శంకరా చార్య స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు పుష్పమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు సువర్ణ పుష్పార్చనను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన భక్తులను ఉద్దేశించి వేద ప్రవచనాలను ప్రసంగించారు అనంతరం ఆయన ప్రధానాలయం ఆధీనంలోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలను



గావించారు స్పటిక లింగానికి ఆయన చేతుల మీదుగా అభిషేకం చేశారు. ఆయనకు ఎదురుగా ప్రధాన ఆలయంలోని వేద పండితులు చతుర్వేద పారాయణాలను వినిపించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్ చైర్మన్ నరసింహామూర్తి ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు



శ్రీధరాచార్యులు కిరణ్ కుమార్ ఆచార్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం కార్యనిర్వహణాధికారి గారు శ్రీ భవానీ శంకర్ గారు స్వాగతం పలికి తీర్థ ప్రసాదములు అందజేయుట జరిగినది. అనంతరము వేద పారాయణం గావించుట జరిగినది

## వృద్ధ మహిళ మెడలోని బంగారు పూసలతాడు అపహరణ

ఆలేరు, మే 25 ప్రభాతవార్త

ఆలేరు మండలం బైరాం నగర్ గ్రామానికి చెందిన వృద్ధ మహిళ నంద బాలమ్మ ఆదివారం రాత్రి సమయంలో ఆమె తన ఇంటి బయట మంచం పై నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ఆవరణలోకి ప్రవేశించి ఆమె మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు తెంపుకొని ఇంటి గోడ దూకి అక్కడనుండి పరారైనట్టు తెలిపారు



## ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా ఉప్పు సాయికిరణ్

తుర్కపల్లి ,మే 25 ప్రభాతవా ర్త



ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన ఉప్పు సాయికిరణ్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా అవకాశం ఇచ్చినటువంటి రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని అన్నారు. కార్యకర్త నమ్మకాన్ని, రాష్ట్ర శాఖ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ



తుర్కపల్లి ,మే 25 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం భవనానికి సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల సహకారంతో మంజూరైన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోనె జహంగీర్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండ

మునుగోడు, మే25, ప్రభాతవార్త:



పలివెల గ్రామానికి చెందిన పాలకూరి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. జెడ్పీహెచ్ఎస్ పలివేల పాఠశాలలో 10 తరగతి చదువుకున్న 2003-04 బ్యాచ్‌కి చెందిన వెంకన్న తోటి స్నేహితులు వెంకన్న మృతిపట్ల బాధ వ్యక్తం చేశారు. స్నేహితుని పిల్లల భవిష్యత్ కోసం తమ వంతుగా 55 వేల రూపాయలను సోమవారం పలివెల పోస్ట్ ఆఫీస్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పాలకూరి అశ్విత పేరు మీద సుకన్య సమృద్ధి యోజనలో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ తమ స్నేహితుని మరణం తీరని లోటున్నారు. వారి కుటుంబానికి అండగా నిలబడి పిల్లల చదువులకు సహకరిస్తామన్నారు. ఈ డబ్బు వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని ఇందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోయ లింగస్వామి, కుంరెడ్డి నవీన్‌రెడ్డి, పంతంగి రవి, బత్తుల కృష్ణ, లింగస్వామి, పంతంగి స్వామి, లింగస్వామి, కోర్పోలు అశోక్, తదితరులు, ఫ్రెండ్స్, పాల్గొన్నారు.

## నగేష్ వర్ధంతిసభను జయప్రదం చేయాలి

మర్రిగూడ/గట్టుప్పల్, మే25, ప్రభాతవార్త:

కుక్కునూరి నగేష్ ప్రథమ వర్ధంతిసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కర్నాటి సుధాకర్ కోరారు. సోమవారం కార్యక్రమ కరపత్రాన్ని గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, గంట నరసింహ, కక్కునూరి రాము, పెదగాని నరసింహ, ఏర్పుల సైదులు, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, పసుపుల చెన్నయ్య, దుబ్బాక శంకరయ్య, ఎర్ర యాదయ్య, ఏర్పులముత్యాలు, పగడాలఆనందు, మొద్దు గాలయ్య, ఖమ్మం చిన్న యాదయ్య, నర్సోజి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే రైతులకు రక్షణ

## గత పాలకుల నిర్లక్ష్యంతోనే గోదాముల కొరత

### రూ.14 కోట్ల 38 లక్షల నిధులతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ హయాంలోనే రైతులకు రక్షణ అని,.. గత పాలకుల నిర్లక్ష్యంతోనే గోదాముల కొరత ఏర్పడిందని, పెద్దపల్లి నియోజకవర్గం ప్రతినిత్యం రైతు సంక్షేమం కోసమే పాటుపడుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో రూ. 14 కోట్ల 38 లక్షల నిధులతో 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాము నిర్మాణానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేసి, భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సరైన గోదాములు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గిడ్డంగుల చైర్మన్ తోడ్పాటుతో ఈ భారీ గోదామును నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలోనే నాబార్డు సహకారంతో ఇదే గ్రామంలో మరో 14 వేల మెట్రిక్ టన్నుల గోదాముకు కూడా శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండేది పెద్దపల్లి నియోజకవర్గంలోనే అని, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బోనస్ నిధుల్లో మన నియోజకవర్గ రైతులకు 88 కోట్ల రూపాయల బోనస్ లభించిందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుల మార్గదర్శకత్వంలో రైతులకు పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నామని, ఇందులో భాగంగానే నియోజకవర్గంలో 25 వేల ఎకరాల్లో మొక్కజొన్నలు సాగు చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో మార్క్ ఫెడ్ ద్వారా మక్కలు కొన్న దాఖలాలు లేవని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాకు రూ. 2400 చొప్పున కొనుగోలు చేస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని విమర్శించారు.

రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న బీజేపీ నాయకులు ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీ వద్ద రైతు గోస వినిపించాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం పేపర్ మీద మద్దతు ధర పెంచడం తప్ప ఒ?... రూపాయి ఇవ్వడం లేదని, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ లాంటి డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల రైతులు కూడా తమ మక్కలను అమ్ముకోవడానికి తెలంగాణకే వస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్వయంగా కేంద్రమే ఎరువులు ఇస్తుందని చెప్పినందున, ఇక్కడి బీజేపీ నాయకులు మొసలి కన్నీరు కార్చడం ఆపి కేంద్రం నుండి రాష్ట్రానికి మరిన్ని రసాయనిక ఎరువులు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాబోయే రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాములు నిర్మిస్తామని, రైతులు పామాయిల్ వంటి లాభసాటి పంటల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు ఖండించిన మండల నాయకులు.



తల్లాడ, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో మొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ నివాసంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పై నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకుడు గొడుగునూరు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జీఎన్ఆర్ గార్డెన్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కాపా సుధాకర్ , కొంతమంది నాయకులు ఎమ్మెల్యేపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఒంటెద్దు పోకడలు పోతున్నారని పాత కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తున్నారని చేసిన ఆరోపణలను మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో అందరూ ముక్తకంఠంతో ఖండించారు. ఎమ్మెల్యే ఇప్పటివరకు సత్తుపల్లి నియోజకవర్గం లో పాత కాంగ్రెస్ కార్యకర్తలని గుర్తించి వారికి పదవులు ఇచ్చి వారికి తగిన గౌరవం ఇస్తున్నారని ఆ విధంగా పాత కాంగ్రెస్ నాయకులను గుర్తించిన ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే పేరు తెచ్చుకున్నారని వ నాయకులు అన్నారు ఇప్పటివరకు ఇచ్చిన పదవులన్నీ కూడా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు ఇకముందు భవిష్యత్తు లో ఇచ్చే పదవులు అయినా నామినేటెడ్ పోసు టలేనా ఎమ్మెల్యే తీసుకునే నిర్ణయాలకు తామందరం కట్టుబడి ఉంటామని 18 మంది సర్పంచులు ఉప సర్పంచులు మండల ముఖ్య నాయకులందరూ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అనేవి లేకుండా అందరినీ కలుపుకొని రాబోయే కాలంలో ఐక్యతగా కొనసాగాలని మండల నాయకులందరూ సూచించారు ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం,: గ్రామం నుండి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లికార్జున్ తాళ్ల జోసెఫ్ తల్లాడ: మేజర్ పంచాయ తీ నుండి మరో జిల్లా కార్యదర్శి కేతేపల్లి భాస్కరరావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి గొడుగునూరు లక్ష్మిరెడ్డి గొడుగునూరు శ్రీనివాసరెడ్డి మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్ మొక్క బసవయ్య రాయల రాము. మల్లారం ,: సర్పంచ్ కటి కిరణ్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారామయ్య ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య అంజయ్య మేడి కృష్ణ తోట మురళి ధనకొండ జగన్. అంబేద్కర్ నగర్: సర్పంచ్ మర్సకట్ల ఇందిర ఉప సర్పంచ్ మరియు జిల్లా కార్యదర్శి మర్సకట్ల బాబు గోపాల్ పేట . సర్పంచ్ తాళ్ల సుధారాణి వెంకటి రెడ్డిగూడెం: సర్పంచ్ మోదుగు తిరుమల్ రావు ఉపసర్పంచ్ పైడిపల్లి జగన్ మాజీ సర్పంచులు పైడిపల్లి కిషోర్ కాంపల్లి వంశీ బాలాపేట: పడాల రత్తయ్య పాలెపు రామారావు గొల్లగూడెం: దుండేటి వీరారెడ్డి కోడూరి రాము గుండేటి వెంకట కృష్ణారెడ్డి బిల్లుపాడు: సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రమేష్ పినపాక; సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు రామచంద్రపురం: సర్పంచ్ తోట రామారావు ఉపసర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు వార్డ్ మెంబర్ రేగల రామారావు మంగాపురం: సర్పంచ్ దగ్గు దేవర నాగ నరసింహారావు ఉపసర్పంచ్ గుజ్జర్లపూడి చింటూ తెలగారం: సర్పంచ్ భూక్య కాళోజి ఉపసర్పంచ్ సిలువేరు నరసింహారావు వారాల అజయ్ మిట్టపల్లి: సర్పంచ్ పోట్రూ స్వప్న శరత్ పోట్రూ శరత్ నూతనకల్: సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి . గణేశుల రవి అడపా అనిల్ కళ్యాణ వెంకటయ్య గూడూరు :సర్పంచ్. బోడ మోనిక .దొడ్డ రామకృష్ణ రంగం బంజర: సర్పంచ్ దేవరపల్లి శ్రీను మాజీ ఎంపీటీసీ పగడాల లచ్చిరెడ్డి . ముద్దునూర్: సర్పంచ్ ఎర్రమల రామ్ మోహన రెడ్డి. ఇనపనూరి సీతయ్య కేశవాపురం: మాజీ సర్పంచ్ వడ్లమూడి వెంకటేశ్వరరావు తదితరులు లక్ష్మీపురం: సర్పంచ్ ఇనుపనూరి అచ్చమ్మ ఉప సర్పంచ్ బండి బాలసౌరి కల కుడిమ: సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు కొమ్మినేని అర్జున్ రావు మాజీ సర్పంచ్ ఆధూరి ఏసు బస్వాపురం: మాజీ సర్పంచ్ వెంకట మైబు కృష్ణారెడ్డి కుర్నవల్లి : అన్నం కోటిరెడ్డి సత్యరెడ్డి మన్సూర్ తండా : బానోత్ సౌందర్య బానోత్ కృష్ణ బానోతు బాల రామానుజవరం: నాగిరెడ్డి శీలం తదితరులు కొత్త వెంకటగిరి: సర్పంచ్ దీవెల4 వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ రామకృష్ణ చారి అంజనాపురం: కొమ్మినేని ప్రభాకర్ కొమ్మినేని విద్యాసాగర్. ఇంకా ఈవిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు గ్రామ అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్లు మాజీ ఉపసర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి



మునగాల ,మే 25, ప్రభాతవార్త

:ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.మునగాల మండల పరిధి జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి సమీపంలో సోమవారం జరిగిన ద్విచక్రవాహనం రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన స్థలంలో ప్రమాదం జరగటానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో అనేక ప్రజా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారులు నియమ నిబంధనలను పాటించకపోవడం అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ప్రమాదం సంభవించడానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని రోడ్డు సంబంధిత లోపాలు ఉంటే సంబంధిత అధికారులకు నివేదించాలని స్థానిక పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు.ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. హెల్మెట్ పెట్టుకోవడం, నిదానంగా వాహనాలు నడపడం, ముందు వెనకాల ఉన్న వాహనాలను గమనిస్తుండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.ఆయన వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి స్థానిక ఏఎస్సై రత్నం పాల్గొన్నారు.

## పవర్ బ్యాంక్ కోసం వైన్స్‌లో విధ్వంసం.

.ఎన్టీపీసీ, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ఉన్న దుర్గా వైన్స్‌లో అర్ధరాత్రి ఓ వ్యక్తి చొరబడి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశాడు. గత హత్య కేసు నిందితుడు పొయిల రాజు మద్యం సేవించే సమయంలో తన పవర్ బ్యాంక్ పోగొట్టుకోవడంతో ఆగ్రహానికి గురై ఈ ఘటనకు పాల్పడ్డాడు. కుర్చీలు, టేబుళ్ల ధ్వంసం చేయడంతో పాటు అగ్ని ప్రమాదం కూడా చోటుచేసుకుంది. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఘటనలో సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం.

## ప్రొఫెసర్ మల్లేష్ గౌడ్‌కు ఘన నివాళి..

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్‌లో స్వర్గీయ ప్రొఫెసర్ తిరకాల మల్లేష్ గౌడ్ 5వ వర్ధంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని 32వ డివిజన్ కార్పొరేటర్ తోట మమత కుమారస్వామి, అనిల్ రావు ప్రారంభించారు. మహనీయుల సేవలను సమాజ సేవ ద్వారా చిరస్థాయిగా నిలబెట్టవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరకాల రాజేశ్వరి, హర్షిత, హారిక, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పట్టణ ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా వార్డుల్లో నిరంతరం లీకేజీ పనులను పూర్తి చేస్తున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ లీకేజీ పనులను ఆయన సందర్శించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 23వ వార్డులో దెబ్బతిన్న డ్రైనేజీ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలోని అన్ని వార్డులలో తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు వాటర్ సప్లై సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ లీకేజీలను అరికడుతున్నారని చెప్పారు. కౌన్సిలర్ విన్నపం మేరకు 23వ వార్డులో దెబ్బతిన్న మురికికాలువను చూశామని, స్థానిక ప్రజలతో చర్చించి త్వరలోనే అక్కడ కొత్త మురికికాలువ నిర్మాణ పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, మున్సిపల్ అధికారులు కుమార్, అనిల్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, జయరాజ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.